Reg. No. H-634 200697 4 పేజీలు: 7 నయాపైసలు

ఆంధ్రజనత

Andhra Janatha సంపాదకుడు: కె. యస్. సుబ్రహ్మణ్యం Hyderabad.

సంపుటి 3 హైదరాబాద్: మంగళవారం 11-3-1958 సంచిక 240

మీ ఇష్టమైన సినిమా చూస్తూ వున్నా స్వంత ఇంటిలో వున్నట్లు అనుభూతిని కలిగించే స్థలం
న్యూ ప్యారడైజ్ హోటల్
(శాఖాహార శుభ్రత చెందిన బోర్డింగ్ మరియు లాడ్జింగ్)
అన్నిహోట్లకు దగ్గరగా నగరమధ్యన వున్నది.
అతి సమంజసమైన ఛార్జీలు
మోజంజాహి మార్కెట్, హైదరాబాద్.
(B. N. P.)

Iris Inks for ALL PENS IN FIVE COLOURS
ఐరిస్ సిరాలు
ఫౌంటెన్ కలాలకు చాలా మంచివి
తయారు చేయువారు:
Research Chemical Laboratories
Madras-4, Bangalore-3, New Delhi 1
RECHLAB'S Iris INK

వచ్చే అసెంబ్లీ సమావేశంలో భూసంస్కరణల బిల్లు ప్రతిపాదన

రైతుకు న్యాయంచేయటం, ఉత్పత్తిని పెంచటం ప్రభుత్వ లక్ష్యాలని శ్రీ కళా ప్రకటన

రెవెన్యూ శాఖ ఖర్చుల నిమిత్తం 5.82 కోట్ల మేరకు అభ్యర్థన

హైదరాబాద్, మార్చి 10

భూ సంస్కరణల బిల్లు అసెంబ్లీ వచ్చే సమావేశంలో ప్రవేశపెట్టబడగలదని రెవెన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావుగారు ఈ రోజున అసెంబ్లీలో ప్రకటించారు.

తెలంగాణా ప్రాంతంలో ఈనాములను రద్దుచేయడానికి సంబంధించిన బిల్లు కూడా వచ్చే సమావేశంలోనే ప్రవేశపెట్టబడగలదని ఆయన అన్నారు.

శ్రీ వెంకటరావుగారు ఈ రోజున అసెంబ్లీలో 1958-59 సంవత్సరానికి భూమిశిస్తు, భూ సంస్కరణలు, జిల్లా పరిపాలన, భూమి నివారణ, జమీందారులకు పరిహారం మొదలగు పద్దులకు గాను సుమారు 5 కోట్ల 82లక్షల రూపాయల మంజూరికై అభ్యర్థనలు ప్రవేశపెట్టారు.

ఈ సందర్భంలో మంత్రిగారు భూ సంస్కరణలకు సంబంధించిన వివిధ విషయాలపై సలహాలు ఇవ్వాలని సభ్యులను కోరారు. సభ్యులముందు ఆయన కొన్ని ముఖ్య అంశాలు ఉంచారు.

కౌలుదారీ పద్ధతి ఉండాలా వద్దా? "వ్యక్తిగత కమతం", "కుటుంబ కమతం", "గిట్టుబాటు కమతం" అనే పదాలకు నిర్వచనాలేమి? భూమిని తిరిగి అందరికీ పంచి ఇవ్వవచ్చునా? అయితే భూస్వాములకు ఎంత నష్ట పరిహారం చెల్లించాలి. ఈ అంశాలపై సభ్యులు తమ అభిప్రాయాలను తెలుపాలని ఆయన కోరారు.

దేశమంతటికీ వీలైనంత వరకూ ఒకే విధమైన భూమి శిస్తు రేట్లు ఉండేటట్లు చేయడానికి ప్రస్తుతం ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. భూ సంస్కరణల వత్కాలంలో రైతుకు ప్రధాన స్థానం ఇవ్వాలని నిర్ణయించబడినది. కౌలుదారులకు, భూమిదున్నే వారికి వీలైనంత ఎక్కువ సహాయం కల్పించాలని ప్లానింగ్ కమిషన్ ఆశయం. ఇప్పటికే అనేక ప్రాంతాలలో కౌలుప్రమాణాలు చాలావరకుతగ్గించివేయబడినవి. ఆంధ్రప్రదేశ్‌లో కూడా కౌలురేట్లను తగ్గించాలనే విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది అని ఆయన అన్నారు.

భూసంస్కరణలు రెండు లక్ష్యాలను సాధించగలవని శ్రీ వెంకటరావుగారు అన్నారు. ఒకటి రైతులకు న్యాయం చేయటం. రెండవది ఉత్పత్తిని పెంచటం అని ఆయన అన్నారు.

భూవసతికి గరిష్ఠ పరిమితి

ఇక కమతాలకు గరిష్ఠపరిమితిని నిర్ణయించాలనే విషయంపై వివిధ వర్గాలలో వివిధరకాల అభిప్రాయాలు ఉన్నాయని మంత్రిగారు అన్నారు. ఒకరకం వారు ఇతర రంగాలలో గరిష్ఠప్రమాణాలు నిర్ణయించనప్పుడు భూవసతికి కూడా గరిష్ఠ పరిమితి నిర్ణయించటం తగదని అభిప్రాయపడుతున్నారు. భూవసతికి గరిష్ఠ పరిమితిని నిర్ణయిస్తే గ్రామీణ నాయకత్వం దెబ్బతింటుందని వారి అభిప్రాయం.

ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలో భూమిశిస్తు రేట్లలో చాలా వ్యత్యాసమున్నదని శ్రీ కళా అన్నారు. ఈ వ్యత్యాసాన్ని తొలగించి రాష్ట్రమంతటికీ ఒకే రేటును నూచించడానికి ప్రభుత్వం ఒకకమిటీని నియమించినది. ఈ ఉభయ ప్రాంతాల రెవెన్యూ

(మిగతా 4వ పేజీలో)

వ్యవసాయ అటవీ శాఖల పద్దులకు అసెంబ్లీ ఆమోదం

హైదరాబాదు, మార్చి 10

రాష్ట్ర అసెంబ్లీ ఈ రోజున వ్యవసాయ, అటవీ శాఖలు, మత్స్యపరిశ్రమ, పశువైద్యం, మొదలుగా గల పద్దులకింద సుమారు 11 కోట్ల రూపాయల డిమాండ్లను మంజూరు చేసినది.

ప్రతిపక్ష సభ్యులు ప్రవేశపెట్టిన కోత్ తీర్మానాలన్నీ త్రోసివేయబడినవి.

ఈ పద్దులపై అసెంబ్లీలో జరిగిన చర్చకు సమాధానమిస్తూ వ్యవసాయ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డిగారు ఆంధ్రప్రదేశ్‌లో అటవీ సంపద విస్తారంగా ఉన్న విషయందృష్ట్యా ఈ రాష్ట్రంలో ఒక వ్యవసాయ కళాశాల నెల్పకోల్పటం అవసరమని కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్రప్రభుత్వం ఒత్తిడి తీసుకురాగలదని సభకు హామీ ఇచ్చారు.

ఈ సంవత్సరం రైతులకు సామాన్య ఎరువు, రసాయనిక ఎరువులు సరఫరా చేయడంలో ఆలస్యం జరిగిందని శ్రీ తిమ్మారెడ్డిగారు అంగీకరించారు. ఈ ఆలస్యానికి సూయజ్ కాలువ మూతపడటం, వాగన్లు సరిగా సరఫరా కాకపోవడం కారణమని ఆయన అన్నారు.

వ్యవసాయదారుడు ఉత్పత్తి చేసిన పంటకు తగిన ధర లభిస్తుందనే హామీ ఉంటేనే కాని ఉత్పత్తి పెరగటం, దేశ ఆర్థిక వ్యవస్థ బాగుపడటం సాధ్యం కాదని శ్రీ తిమ్మారెడ్డి పునరుద్ఘాటించారు.

వ్యవసాయం ఈరోజున ప్రమాదంలో కూడా ఉన్న వృత్తిగా మారినదని ఆయన అన్నారు. ప్రతిరంగంలోను ప్రజలు తమ కష్టానికి ఫలానా ఇంతధరలభించాలని కాంక్షించి అలాగే పుచ్చుకుంటున్నారు. అలాంటప్పుడు వ్యవసాయదారు తన ఉత్పత్తులకు కొంత కనీస ధర లభించాలని కోరితే ఆయనను ఎందుకు నిందించాలో తమకు అర్థం కావటం లేదని మంత్రిగారు అన్నారు. ఈ సందర్భంలో ఆయన రైతుల పరిస్థితిని బాగుపరచడానికి ప్రభుత్వం శక్తివంచన లేకుండా కృషిచేస్తుందని హామీ ఇచ్చారు.

ఆధికోత్పత్తిని సాధించడానికిగాను కేంద్రం తలపెట్టిన వ్యవసాయ పరిశోధనా పథకాలు, తదితర పథకాల ద్వారా లభించే సౌకర్యాలను రాష్ట్ర ప్రభుత్వం వినియోగించుకుంటున్నదని ఆయన అన్నారు. చిన్న తరహా నీటి వనరులను అభివృద్ధి పరచుకొనడానికి మనకు ఎంతో అవకాశమున్నదని అన్నారు. చిన్న తరహా

(మిగతా 4వ పేజీలో)

భారతదేశంలో ముడిఫిల్ము ఉత్పత్తి

ఫ్యాక్టరీస్థాపనకు జర్మన్ సంస్థతో రాయబారాలు

న్యూఢిల్లీ, మార్చి 10

భారతదేశంలో ముడిఫిల్ములను ఉత్పత్తిచేసే ఫ్యాక్టరీ నొకదానిని స్థాపించేందుకుగాను త్వరలో జర్మన్ ఫిల్ము సంస్థ 'అగ్ఫా'తో రాయబారాలు జరుగుతున్నాయని లోక్‌సభలో ఈ రోజున వాణిజ్యపరిశ్రమల ఉపమంత్రి సతీశ్ చంద్ర ఒక ప్రశ్నకు సమాధానమిస్తున్న సందర్భంలో వెల్లడించారు.

ఫ్యాక్టరీ నెలకొల్పటానికిగాను ఊటీ, రాంచీ, డెహరాడున్ మొదలుగా గల ప్రదేశాలన్నిటినీ ఒక నిపుణుల సంఘం పరిశీలించినదని ఆయన అన్నారు. ఊటికి సమీపంలో నీలగిరి కొండలలో ఫ్యాక్టరీ నెలకొల్పడం బాగుగా ఉంటుందని ఆ సంఘం అభిప్రాయ పడిందని, అయితే స్థలనిర్ణయం ఇంతవరకు కాలేదని ఆయన తెలిపారు.

సుమారు 7.5 కోట్ల ఖర్చుతో స్థాపించబడే ఈ ఫ్యాక్టరీ సంవత్సరానికి 50 కోట్ల అడుగుల ముడి ఫిల్ముల ఉత్పత్తి చేసేటట్టుగా డిజైన్ చేయబడినదని ఆయన తెలిపారు. ప్రస్తుతం మన దేశంలో సంవత్సరానికి 80 కోట్ల అడుగుల ఫిల్ము వినియోగించబడుతున్నది. కాని 1960-61 నాటికి ఈ నిడివి 40 కోట్ల అడుగుల వరకు పెరుగి వచ్చునట.

అణ్వస్త్ర ప్రయోగాలపై నిషేధం

అమెరికా వైఖరిలో మార్పు సంభవం

వాషింగ్‌టన్, మార్చి 10

అణు బాంబుల ప్రయోగాలను తాత్కాలికంగా నిలిపివేయటానికి సంబంధించి ఇటీవల తమకు కల్గిన సూత్న ఆలోచనపై అమెరికా విదేశాంగ కార్యదర్శి శ్రీ జాన్ ఫాస్టర్ డల్లెస్ మనీలాలో బ్రిటిష్ ఫ్రెంచి విదేశాంగ మంత్రులతో చర్చలు జరుపుతారని పెలుస్తున్నది.

గతంలో అమెరికా సూత్రప్రాయంగా అణుబాంబు ప్రయోగాల నిషేధానికి అంగీకరిస్తూ రెండు పరతులను విధించి యుండెను. ఇందులో ఒకటి అణుబాంబు ప్రయోగాల నిషేధం సక్రమంగా అమలు పరచబడుతున్నదీ లేదీ తనిఖీ చేయడానికి ఒక యంత్రాంగం ఏర్పాటు చేయటం. రెండవది ఆయుధోత్పత్తి కోసంగాను రష్యా అణుసామగ్రిని ఉత్పత్తి చేయకుండా ఉండటం.

అయితే గత మంగళవారం నాడు శ్రీ డల్లెస్ ఇక్కడ ఒక పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ అణుబాంబుప్రయోగాలను నిషేధించాలనే సమస్యపై అమెరికా వైఖరిని కొద్దిగా మార్చాలని తాము నిర్ణయించుకొన్నట్టు ప్రకటించారు.

"ఈ విషయంలో కొన్ని మార్పులు వచ్చే అవకాశాలు మాకు కనిపిస్తున్నవి. నిసం మామట్టుకు మేమైనా కొంత మార్పును తీసుకువస్తాం. ఈవిషయంపై మా మిత్రులతో చర్చలు జరుపుతాం" అని అన్నారాయన. అయితే ఈ సమస్యపై అమెరికా వైఖరి ఏమిటనే విషయం ఇంకా ఇదమిద్ధంగా నిర్ణయం కాలేదు గనుక తాము ఇప్పుడే ఏమీ చెప్పదలచుకోలేదని ఆయన ప్రకటించారు.

కనీసం తనిఖీ ఏర్పాట్లకు రష్యా ఒప్పుకుంటే అణుబాంబు ప్రయోగాల తాత్కాలిక నిషేధానికి అమెరికా అంగీకరించ వచ్చునని నిన్న ఇక్కడ కొన్ని ఊహాగానాలు బయల్దేరినవి.

వార్ధిపుల ఉరేగింపు

హైదరాబాద్, మార్చి 10

ఆరు రూపాయల అదనపు కరువు భత్యం ఇవ్వనందుకు నిరసనగా ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ సహకార సంఘానికి చెందిన 2 వేల మంది కార్మికులు ఈ రోజున ఒక ఊరేగింపు నిర్వహించారు.

రజాకార్ సంస్థ పునరుద్ధరణ:

అవసరమైతే తీవ్ర చర్యలు గైకొనటానికి ప్రభుత్వం వెనుదీయదు

ముఖ్యమంత్రి హెచ్చరిక

హైదరాబాద్, మార్చి 10

మజ్లిస్-ఇత్తిహాదుల్ ముస్లిమీన్ సంస్థ ఏంచేస్తున్నదీ ప్రభుత్వం ఎప్పటికప్పుడు కనిపెట్టి చూస్తున్నదని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు నేడు రాష్ట్ర శాసనసభలో అన్నారు.

అవసరం ఏర్పడ్డప్పుడు తగిన కఠినమైన చర్య తీసుకొనటానికి ప్రభుత్వం వెనుకాడదని కూడా ఆయన అన్నారు.

మజ్లిస్ సంస్థ తిరిగి తలఎత్తిన విషయానికి సంబంధించి ఒక స్వల్ప వ్యవధి ప్రశ్న సందర్భంగా పలువురు సభ్యులు అడిగిన అనుబంధ ప్రశ్నలకు సమాధానం చెప్తున్న సందర్భంలో ముఖ్య మంత్రి పై విధంగా ప్రకటించారు:

మజ్లిస్ సంస్థ ప్రస్తుతం సాగిస్తున్న కార్యక్రమాలను ప్రస్తావించి ముఖ్య మంత్రి ఇంకా ఇలా అన్నారు.

"స్థూలంగా చెప్పాలంటే ప్రస్తుతం వారు (మజ్లిస్) సభలు, ఊరేగింపుల జరపటంతో కాలక్షేపం చేస్తున్నారు. సభలు ఎక్కువ భాగం మసీదులలో జరుగుతున్నవి. ముస్లిములు ఆర్థికంగా వెనుకబడి ఉన్నారనీ, రాజకీయాలలో ప్రవేశించి మజ్లిస్ సంస్థ వారిని ఉద్ధరించటానికి కంకణం కట్టుకున్నదని ఆ సభలలో ఉపన్యాసాలు సాగిస్తున్నారు.

"రాజధానిలో తిప్పించి ఈ మజ్లిస్ సంస్థపట్ల ఇతరత్రా ఆసక్తి కనపడగా ఇక్కడికి వచ్చినవారిలో వారికి అనేక భేదాభిప్రాయాలు ఉన్నాయి. "జైల నుంచి విడుదలై హైదరాబాదులో ఉన్న హారంరోజులలోను మాజీరజాకారనాయకుడు కాశింరజ్వీ ఈ సంస్థను తిరిగి నిర్మించిన విషయం నిజమే ఐతే ఈ కృత్రిమ సంస్థ అల్పకాలం బ్రతకటం కష్టం. మజ్లిస్ నాయకులు ఈ జాన్ని గ్రహించి పరిస్థితులను సరిగా అర్థంచేసుకొన గలరని ఆశిస్తున్నాను.

ప్రశ్న: మజ్లిస్ ఇత్తిహాద్ సంస్థను ప్రభుత్వం నిషేధిస్తుందా?

ముఖ్యమంత్రి: పరిస్థితి ఏమిటో ప్రభుత్వం ఒక కంట కనిపెట్టి చూస్తున్నది.

మనం బలహీనతకు చిహ్నం కాదు మజ్లిస్ నాయకులు కొత్త పరిస్థితులకు అనుగుణ్యంగా నడుచుకొంటాంని ఆశిస్తున్నాను.

ప్రశ్న: ప్రభుత్వోద్యోగుల సహాయంతో మజ్లిస్ సంస్థ తన కార్యక్రమాలను రహస్యంగా జిల్లాలకు ప్రాకిస్తున్నది. ప్రభుత్వానికి ఈ విషయం తెలుసునా?

ముఖ్యమంత్రి: మజ్లిస్ సంస్థకు జిల్లాలతో ఎటువంటి పలుకుబడిగాని, గౌరవం గాని లేదు. హైదరాబాద్ నగరంలో మట్టుకు అదికొంచెం తలయెత్తుకొని పనిచేస్తున్నది మజ్లిస్ కార్యక్రమాలలో ప్రభుత్వోద్యోగులు రహస్యంగా సంబంధం పెట్టుకొంటున్న విషయం ప్రభుత్వానికి తెలియదు. ఈ ఆరోపణలో నిజం ఏమైనా ఉన్నట్లయితే ప్రభుత్వం అటువంటి ఉద్యోగులపై తీవ్ర

(మిగతా 4వ పేజీలో)

రాష్ట్రంలో రోడ్ల నిర్మాణం

20 లక్షల మంజూరీ

హైదరాబాద్, మార్చి 10

ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం ఈరోజున ముఖ్య మంత్రి శ్రీ సంజీవరెడ్డిగారి అధ్యక్షతన సమావేశమై రాష్ట్రంలో వర్కర్ ఫ్యాక్టరీలు ఉన్న ప్రాంతాలలో రోడ్లు వేయడానికిగాను 20 లక్షల రూపాయలు మంజూరుచేశారు.

ప్రస్తుత రోడ్ల నిర్వహణకు మొత్తం 85 లక్షల రూపాయలు మంజూరు చేయబడినవి. ఇందులో నుంచి 25 లక్షలు జిల్లాబోర్డుల కింది రోడ్ల కోసం కేటాయించబడినవి.

మాస్కో, మార్చి 10

శ్రీ కాట్టూ ప్రసాద్ గురూజీ ప్రముఖ భారతీయ భాషా శాస్త్రవేత్త వ్రాసిన హిందీ వ్యాకరణం మాస్కోలో రష్యన్ భాషలో అనువదింప బడినది.

ప్లానింగ్ కమిషన్ పునర్ నిర్మాణం

అన్ని సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొనటానికి

న్యూఢిల్లీ, మార్చి 10

ద్వితీయ ప్రణాళిక అవసరాలను తట్టుకొనటానికి వీలుగా భారతప్రభుత్వం ప్లానింగు కమిషన్‌ను పునర్ వ్యవస్థీకరించటానికి సంకల్పించుకొన్నదని ప్లానింగ్ మంత్రి కార్యదర్శి శ్రీ ఆర్. ఎల్. ఎన్. మిశ్రా నేడు లోక్‌సభలో అన్నారు.

శ్రీమతి తారకేశ్వరి సిన్హా అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్తూ ప్లానింగ్ కమిషన్ పనిని వృథా శ్రమభారం లేకుండా మరింత కట్టుదిట్టం చేసి కొత్తగా మరికొన్ని కార్య విభాగాలను 1. శాస్త్రీయ, సాంకేతిక సిబ్బంది 2. సంఖ్యా వివరాల సేకరణ 3. అంతర్జాతీయ వ్యాపారం, అభివృద్ధి 4 సయమబద్ధమైన ప్రణాళికా రచన మొదలైన వాటిని అప్పజెప్పటానికి ఈ పునర్ వ్యవస్థీకరణ తలపెట్టబడిందని శ్రీ మిశ్రా అన్నారు.

కమిషన్ నిబంధనావళిగాని, దాని విధులు, బాధ్యతలనుగాని సవరించటం ఏమీ జరగదని ఆయన అన్నారు. ప్లానింగ్ కమిషన్ పునర్ వ్యవస్థీకరణకు సంబంధించిన ఇతర ముఖ్యాంశాలు ఈ విధంగా ఉన్నవి:

1. ప్రస్తుత కార్యవిభాగాలను ప్రత్యేకించి ఆర్థిక, సంఖ్యా సమాచారానికి సంబంధించిన వాటిని మరింత కట్టుదిట్టం చేయటం: వివిధ సమస్యలనుఆలోచించి ప్లానింగ్ కమిషన్ స్వతంత్రంగా తన పరిశీలనను సాగించటానికిగాను వివిధ డివిజన్ల అధిపతులుగా ఫుల్‌టైమ్ అధికారులను నియమించటం

2. ఇటు ప్లానింగ్ కమిషన్‌లోను, అటు మంత్రివర్గ శాఖలలోను ఒకే పని రెండుసార్లు జరుగకుండా ప్లానింగ్ కమిషన్ విభాగాలు, మంత్రివర్గ శాఖల మధ్య పూర్తి సమన్వయాన్ని సాధించటం.

3. కార్యక్రమాల పరిపాలన శాఖలోని సలహా బాధ్యత ప్లానింగ్ కమిషన్ సాగించే పనితో సాన్నిహిత్యాన్ని కలిగి ఉండేటట్టు చేయటం.

అనుబంధ ప్రశ్నలకు సమాధానం చెప్తూ అన్నిసమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొనటానికి ఈ పునర్ వ్యవస్థీకరణ తలపెట్టబడిందని శ్రీ మిశ్రా అన్నారు.

వేతనాల బోర్డు నిర్ణయాలనుఅమలు పరచిన పత్రికలు

న్యూఢిల్లీ, మార్చి 10

కేంద్ర కార్మిక ఉపమంత్రి శ్రీ అబిద్ అలీ ఈ రోజున లోక్‌సభలో ఒక ప్రశ్నకు ప్రాతపూర్వకంగా సమాధానమిస్తూ దేశం మొత్తం మీద ఇంతవరకు 59 పత్రికా సంస్థలు వేతనాల బోర్డు నిర్ణయాలను పూర్తిగా అమలు పరచినాయని అన్నారు. మరో 59 సంస్థలు ఆ నిర్ణయాలను "కొంతవరకు" అమలు పరచినాయట.

వేతనాల బోర్డు నిర్ణయాలను పూర్తిగా అమలు పరచిన సంస్థల రాష్ట్రాలవారీ సంఖ్య ఈ విధంగా నున్నది. ఆంధ్ర 8, ఒరిస్సా 5, ఉత్తర ప్రదేశ్ 5, బొంబాయి 17, బీహార్ 2, పంజాబ్ 5, మధ్యప్రదేశ్ 2.

కొంతవరకు అమలు పరచిన సంస్థల రాష్ట్రాలవారీ వివరాలు: ఆంధ్ర 41, కేరళ 6, ఉత్తర ప్రదేశ్ ఒకటి, బొంబాయి 3, బీహార్ 2, పంజాబ్ ఒకటి, ఢిల్లీ 5.

న్యూయార్క్ ప్రతి

న్యూయార్కు, మార్చి 5

నేటి ప్రారంభ ధర:	85. 70
నేటి ముగింపు ధర:	86. 65

పరోక్ష మార్గాల గుండా పరిశ్రమల జాతీయకరణ

ప్రభుత్వం అటువంటి పద్ధతులకు పూనుకోదని ప్రధాని హామీ

న్యూఢిల్లీ, మార్చి 10

జీవిత భీమా కార్పొరేషన్‌ను ఆధారం చేసుకొని దొడ్డిదోవగుండా ప్రయివేటు రంగంలోని పరిశ్రమలను జాతీయం చేసుకోవాలన్న ఉద్దేశం భారత ప్రభుత్వానికి లేదని ప్రధాని నెహ్రూ ఈరోజున ఇక్కడ భారత వాణిజ్య, పారిశ్రామిక మండలుల సమాఖ్య సమావేశంలో అన్నారు.

అదే సమయంలో ప్రభుత్వానికి సంబంధం ఉన్న సంస్థలను స్వేచ్ఛాయత్తమైన సుడిగుండంలో పడిపోకుండా కాపాడే హక్కును ప్రభుత్వం తన అధీనంలో ఉంచుకొంటుందని ఆయన అన్నారు. ఎల్. ఐ. సి పెట్టుబడుల విధానాన్ని రూపొందించడంలో ప్రభుత్వం తన సాధారణ విధానాలను దృష్టిలో ఉంచుకొంటుందని శ్రీ నెహ్రూ అన్నారు.

జీవిత భీమా కార్పొరేషన్ పెట్టుబడి విధానాన్ని గూర్చి వాణిజ్య పారిశ్రామిక మహామండలి వార్షిక సభలో శ్రీ నెహ్రూ ప్రస్తావిస్తూ ఇలా అన్నారు: జీవిత భీమా కార్పొరేషను స్థాపన సమయమున పార్లమెంటులో ప్రయివేటు రంగం ప్రతినిధులు మాట్లాడుతూ సంస్థ ద్రవ్యంలో కొంతభాగం ప్రయివేటు కార్పొరేషన్లలో పెట్టుబడి పెట్టాలని కోరారు. ఆ సూచనను ప్రభుత్వంఅంగీకరించింది. 100లో ఇన్ని

(మిగతా 4వ పేజీలో)

మనీలాకు డల్లెస్, పినోల ఆగమనం

మనీలా, మార్చి 10

రేపు ఇక్కడ ప్రారంభం కానున్న సీటోకౌన్సిల్ సమావేశంలో పాల్గొనేటందుకుగాను అమెరికా విదేశాంగ కార్యదర్శి జాన్ ఫాస్టర్ డల్లెస్ నేడు ఇక్కడికివచ్చారు.

ఫ్రెంచి విదేశాంగమంత్రి క్రిస్టియన్ పినో కూడా ఈ రోజు ఉదయం ఇక్కడికి చేరుకున్నారు.

శ్రీ మధుసూదన్‌రావు గారికి సంపూర్ణారోగ్యం

న్యూఢిల్లీ, మార్చి 10

గడచిన 4 వ తేదీనాడు లోక్ సభలో హఠాత్తుగా మూర్ఛ పడిపోయిన ఆంధ్రసభ్యుడు శ్రీ ఇ. మధుసూధన్‌రావుగారికి ఇప్పుడు సంపూర్ణ ఆరోగ్యం చేకూరినది. ఆయన తిరిగి తమ కార్యక్రమాలన్నిటిలో యథాప్రకారం పాల్గొంటున్నారు.

ఈ సందర్భంలో ఒక ప్రకటన చేస్తూ శ్రీ రావు ఆయన ఆరోగ్యాన్నిగురించి పరామర్శ చేసిన మిత్రులందరికీ కృతజ్ఞతను తెలిపారు.

హైదరాబాద్, మార్చి 10

విక్టోరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ (శ్రీమతి) ఎ. మత్తన్ నిన్న ఆస్పత్రిలో మరణించారు.

తెలంగాణా ఉద్యోగుల ఇబ్బందుల పరిశీలన

ఉపసంఘం నియామకం

హైదరాబాద్, మార్చి 10

తెలంగాణా ప్రాంతానికి చెందిన ఉద్యోగుల ఇబ్బందులను పరిశీలించడానికిగాను రాష్ట్ర ప్రభుత్వం ముగ్గురు సభ్యులతో ఒక ఉప సంఘాన్ని నియమించినట్టు విశ్వసనీయంగా తెలుస్తున్నది.

ఈ ఉపసంఘంలో రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం పి పాయి గారు కాక తెలంగాణా ప్రాంతానికి చెందిన ఇద్దరు సీనియర్ అధికారులు సభ్యులుగా ఉంటారని కూడా తెలుస్తున్నది. -ఎ.ఎస్.ఎస్.

గానుగ నూనె సప్తాహం

హైదరాబాద్, మార్చి 10

గ్రామీణ పరిశ్రమలు సహకార సంఘాల ద్వారా నిర్వహించిన పథకంలో మిల్లులతో పోటీ చేయడం సాధ్యం కాగలదని గానుగ నూనె సప్తాహాన్ని ప్రారంభిస్తూ పరిశ్రమల మంత్రి శ్రీ అనగాని భగవంతరావు నేడిక్కడ అన్నారు. అలాటి పరిస్థితులలో ఉత్పత్తి వ్యయం తగ్గించడానికి వీలవుతుందని ఆయన అన్నారు.

ఒకరి సమస్యలను ఒకరు అర్థంచేసుకొన్నట్టయితే ఇటు గానుగలు, అటు మిల్లులుకూడా ఒకదానితో ఒకటిపోటీ పడకుండా నడుపుకో వచ్చునని మంత్రిగారు అన్నారు. మంచి నాణ్యత కల్గి, స్వచ్ఛంగా ఉండే నూనెను ఉత్పత్తి చేసినట్టయితే గానుగలు మిల్లులను వెనుక వేయగలవని ఆయన అన్నారు.

నేటినుంచి దేశమంతటా గానుగ నూనె సప్తాహం జరుపబడుతుంది. హైదరాబాదులో తేల్ పారిశ్రామిక సహకార సంఘం వారి ఆధ్వర్యంలో ఈ సప్తాహం జరుపబడుతున్నది.

నేటి సమావేశానికి అసెంబ్లీ స్పీకర్ శ్రీ కాళేశ్వరరావు అధ్యక్షత వహించారు. గ్రామీణ పరిశ్రమలు అభివృద్ధి చెందినట్టయితే నిరుద్యోగ సమస్య చాలావరకు పరిష్కారం అవుతుందని ఆయన అన్నారు.

పరిశ్రమలశాఖజాయింట్ డైరెక్టర్ ఆర్. వి. రావుకూడా ప్రసంగించారు.

గ్రామీణ నూనె పరిశ్రమ సహకార సంఘం అర్గనైజర్ శ్రీ ఎస్. చంద్రమౌళి అతిథులను అభినందించారు.

ఆంధ్ర గాల్వనైజింగ్ అండ్ ఇంజనీరింగ్ వర్క్స్
హాట్ డిప్ గాల్వనైజర్స్, ప్రిఫ్యాబ్రికేటెడ్ స్టీల్ స్ట్రక్చర్స్ మరియు స్ట్రక్చరల్ ఇంజనీర్లు
68, కింగ్స్‌వే, సికింద్రాబాద్
వివరాలు కావలసిన వారు తెలుసుకొన వచ్చును

హేవిళంబినామ సంవత్సరం
మంగళ వారం, మార్చి 11, 1958
ఫాల్గుణ బహుళ షష్ఠి
షష్ఠి వు॥ 11-40
అనురాధ రా॥ 12-58
వర్జ్యం ఉ॥ 7-19

ఆంధ్ర జనత
మంగళ వారం, మార్చి 11, 1958

ప్రచురణ కర్తల సాధక బాధకాలు

తెలంగాణా ప్రాంతానికి సంబంధించిన పాఠ్య పుస్తకాల విషయమై హైదరాబాదు, సికింద్రాబాదు పుస్తక ప్రచురణకర్తల సంఘంవారు ఇటీవల రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శికి ఒక విజ్ఞాపన పత్రం సమర్పించారు. ప్రచురణ కర్తలు విద్యాశాఖ కార్యదర్శిని కలుసుకున్నారంటే, పాఠ్య పుస్తకాల ప్రచురణను జాతీయం చేయవలదని అభ్యర్థించటానికేనని అంతా అనుకోవచ్చు. కాని ప్రచురణ కర్తలు అట్టి అభ్యర్థనను దేనినీ చేయలేదు. పాఠ్య పుస్తకాలను జాతీయం చేయాలన్న ప్రభుత్వ విధానాన్ని వారు శిరసావహించి తదనుగుణంగా తమతమ ప్రచురణ సంస్థలను ఎత్తివేయటానికి ఇప్పటినుంచీ సన్నాహాలు సాగిస్తున్నారు. ఇది అధికారులు హర్షించదగిన విషయం. వారు కోరేదల్లా ఈ లోగా వారికి నష్టం వాటిల్లకుండా చూడమనే. విద్యాశాఖవారు ఇటీవల ఒక తాఖీదును జారీ చేశారు. ఈ తాఖీదులోని ముఖ్యాంశాలు ఏమిటంటే (1) కొత్త పాఠ్య పుస్తకాల లోగా సమర్పించాలి; (2) ఒక్కొక్క పుస్తకానికి ఒక వెయ్యి రూపాయలు డిపాజిట్ చెల్లించాలి; (3) పుస్తకాలపై సూటికి 15 వంతులు రాయల్టీ చెల్లించాలి.

ఈ విషయానికి సంబంధించిన వివరాలనుబట్టి చూస్తే, విద్యాశాఖ అధికారులు ప్రచురణకర్తల సాధక బాధకాలను, కష్ట నష్టాలను సానుభూతితో పరిశీలించకుండా పై షరతులను విధించారని వ్యక్తమౌతున్నది. వచ్చే సంవత్సరం ప్రాథమిక తరగతుల పాఠ్య పుస్తకాలను జాతీయం చేయటానికి ప్రభుత్వం నిర్ణయించుకొన్నప్పుడు, కొత్తగా పుస్తకాల ప్రతులను సమర్పించమని కోరటంలో అర్థం లేదు. క్రిందటి సంవత్సరం సెలక్టు కాబడిన పాఠ్య పుస్తకాలలో హెచ్చుభాగం అమ్ముడు కాకుండా ఉండిపోయినవని ప్రచురణ కర్తలు అంటున్నారు. కొత్త పుస్తకాలను సమర్పించాలన్నట్లయితే, క్రిందటి సంవత్సరం సెలెక్టు కాబడిన పుస్తకాలకు అచ్చు వేయటానికి ఖర్చు చేయవలసిన మొత్తాలన్నీ దండుగై నట్లేకదా? పైగా రెండు సంవత్సరాలలోగా పాఠ్య పుస్తకాలను మార్చరాదని తెలంగాణాలో ఒక సాంప్రదాయం ఉంటూ వచ్చింది. ఈ సాంప్రదాయాలవల్ల ఒక సంవత్సరంలో వచ్చిన నష్టాన్ని ప్రచురణ కర్తలు ఆ పై సంవత్సరంలో కూడదీసుకొనటానికి అవకాశం ఉండేది. పైగా ప్రతీ పుస్తకానికి వెయ్యేసి రూపాయలు డిపాజిట్టు పెట్టమనడం, సూటికి 15 వంతుల రాయల్టీ చెల్లించమనటం కూడా హైదరాబాద్ నిబంధనలకు విరుద్ధం. చిన్న చిన్న ప్రచురణ కర్తలకు ఈ షరతులు చాలా నష్టదాయకం. ఇంతేగాక, కొత్త పుస్తకాలను సమర్పించటానికి కేవలం 20 రోజుల గడువే ఇవ్వబడింది. 20 రోజులలో పుస్తకాలను వ్రాయించి, అచ్చు వేసి ఇవ్వటం అసాధ్యమని, ఒకవేళ అది సాధ్యమైన పనే అనుకొన్నప్పటికీ, అట్టి పుస్తకాలలో ఒప్పులకంటె తప్పులే ఎక్కువగా కనిపిస్తాయని వేరే చెప్పనవసరం లేదు. ఈ విషయాలన్నిటినీ ప్రచురణ కర్తలు విద్యాశాఖ కార్యదర్శికి వివరించారట. కాని, ఆయన వారు చెప్పిన దంతా శ్రద్ధగా ఆలపించారే గాని, తమ నిర్ణయాలను మార్చటానికి అవకాశం లేదని అన్నారట. ఒహుశా ఇది ప్రభుత్వ విధానానికి సంబంధించిన విషయాలు కావున ఆయన స్వతంత్రించి ఏమీ చేయజాలక పోయి ఉండవచ్చు. కావున, విద్యాశాఖామంత్రి శ్రీ పట్టాభి రామారావుగారు జోక్యం కల్పించుకొని, ఈవిషయాన్ని తిరిగి పరిశీలించి, ప్రచురణ కర్తలకు నష్టం కలుగకుండా చూడగలరని మేము ఆశిస్తున్నాం.

హిందీ సాంకేతిక పదాలు

గ్రంథాలకు ప్రభుత్వ బహుమతులు

న్యూఢిల్లీ, మార్చి 9

గణితశాస్త్రం, రసాయనికశాస్త్రం, ఆర్థిక శాస్త్రం, వ్యవసాయం, విద్యాశాస్త్రాలను గురించి హిందీ భాషలో భారత ప్రభుత్వం తయారు చేసిన హిందీ పదాలను వినియోగించి రచించబడే గ్రంథాలలో ఉత్తమమైన వాటికి రు 15,000, 000,500రూ.ల మూడుబహుమతులు భారత ప్రభుత్వ విద్యా, వైజ్ఞానిక పరిశోధనల మంత్రిత్వశాఖ ఒక పత్రికా ప్రకటన చేసింది.

భారత ప్రభుత్వం తయారు చేసిన హిందీ పదజాలం వాడకాన్ని ప్రోత్సహించడానికే యీ బహుమతులు తలపెట్టబడ్డాయి. పైన పేర్కొన్న అయిదు విషయాలకు సంబంధించిన సాంకేతిక పదాల జాబితాలు న్యూఢిల్లీలోని కేంద్ర విద్యామంత్రిత్వశాఖ, అండర్ సెక్రటరీ (హిందీవిభాగం) నుంచి పొందవచ్చును.

పై అయిదు విషయాల మూల సూత్రాలను అసాంకేతిక భాషలో చెప్పి, ప్రత్యక్ష ఉదాహరణలు, ఉచితమైన చిత్రాలతో ఆ గ్రంథాలను రచించాలి. అచ్చులో ఒక్కొక్క గ్రంథం 200 పేజీలకు పైన వుండరాదు. సచిత్రగ్రంథమై వుండాలి.

రచయితలు తమ గ్రంథాలు లేక వ్రాతప్రతులయొక్క ఆరేసి ప్రతులు రచయితను గురించిన వివరాలతో సహా 1958 సెప్టెంబరు 9వ తేదీలోగా యీ క్రింది చిరునామాకు పంపాలి.

'అండర్ సెక్రటరీ, హిందీ విభాగం, భారత ప్రభుత్వ విద్యా, వైజ్ఞానిక మంత్రిత్వశాఖ, న్యూఢిల్లీ; గ్రంథాలు లేక వ్రాతప్రతుల బంగిపై ప్రాసరాణిక గ్రంథాలకు బహుమతులు అని వ్రాయబడి ఉండాలి. ఈ సందర్భంలో పంపబడిన గ్రంథాలు లేక వ్రాతప్రతులు తిరిగి పంపబడవు.

ఈ గ్రంథాలు ఉన్నత ప్రమాణాలు కలిగి వుండి, భారత రాజ్యాంగం లోని 351వ అధ్యాయంలో పేర్కొనబడిన హిందీ భాషానిబంధనలకు అనుగుణంగా వున్నట్లు నిర్ణయించబడిన వాటికి బహుమతులు యివ్వబడతాయి. ఈ విషయంలో ప్రభుత్వ నిర్ణయంఅంతిమనిర్ణయం యీ గ్రంథాలు తమకు చేరిన తర్వాత సాధ్యమైనంత త్వరలో ప్రభుత్వం బహుమతులను ప్రకటిస్తుంది. గ్రంథాల యోద్యోగులను గురించి ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపబడవు. బహుమతి ధనం రచయితలకు నేషనల్ సేవింగ్సు సర్టిఫికేట్ల రూపంలో యివ్వబడుతుంది.

ప్రథమ బహుమతి వచ్చిన గ్రంథాల కర్తలు, తమ ప్రకటన కర్తల ద్వారా గ్రంథాలను ప్రచురించలేకపోతే, ప్రభుత్వం ప్రచురణ ఏర్పాట్లను చేయవలదు. అట్టి సందర్భాలలో ప్రభుత్వం రచయితలకు రాయల్టీలు యివ్వగలదు. రచయిత ప్రచురణ సౌకర్యాలను పదులు కొని, ఇతర వివరాలకు అండర్ సెక్రటరీ, హిందీ విభాగం కేంద్ర విద్యా, వైజ్ఞానిక పరిశోధనల మంత్రిత్వ శాఖ, న్యూఢిల్లీకి వ్రాయాలి.

మే 1వ తేదీనాటికి పాఠ్యపుస్తకాలు

జాతీయకరణకు కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ ఆమోదం

హైదరాబాదు, మార్చి 10

పాఠ్యపుస్తకాల జాతీయకరణ పథకాన్ని రాష్ట్ర కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నిన్నటిదినం జరిపిన సమావేశంలో ఏకగ్రీవంగా ఆమోదించినది. ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి గారు సమావేశానికి అధ్యక్షత వహించారు.

పథకాన్ని ఏ విధంగా ఆచరణలో పెట్టాలి అన్న విషయంపై సమావేశంలో అనేకసూచనలు చేయబడ్డాయి.

సమావేశానంతరం ముఖ్య మంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ పథకాన్ని దశలవారీగా అమలుపర్చడానికి సంబంధించిన వివరాలను ప్రభుత్వం తయారు చేస్తుందని అన్నారు. పథకాన్ని అమలు పరచటానికి ప్రత్యేకంగా ఒక శాసనం అవసరంలేదనీ, ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ల ద్వారా అది అమలుపరచబడుతుందనీ ఆయన అన్నారు.

1958-59 విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వం పాఠ్యపుస్తకాల ప్రచురణను ప్రారంభిస్తుంది. మే 1వ తేదీ నాటికి విద్యార్థులకు అవసరమైన పుస్తకాలన్నీ అందజేయబడతాయి. ఈ పథకానికి నాందిగా ప్రభుత్వం మొదట 1వ తరగతినుంచి 5వ తరగతివరకు అవసరమైన తెలుగు పాఠ్యపుస్తకాలను ప్రచురిస్తుంది. తర్వాత క్రమేపీ ఈపథకం 6 నుంచి 8వ తరగతి, తర్వాత సెకండరీ పాఠశాలలను విస్తరింప బడుతుందని శ్రీ సంజీవరెడ్డిగారు వివరించారు.

పథకాన్ని అమలు పర్చటానికిగాను రాష్ట్రంఅంతా మూడుభాగాలుగా విభజించబడింది. సర్కార్ ప్రాంతాలుఆంధ్ర విశ్వవిద్యాలయంక్రింద, రాయలసీమ ప్రాంతాలు శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంక్రింద, తెలంగాణా ప్రాంతాలు ఉస్మానియా విశ్వవిద్యాలయంక్రింద ఇలా మూడువిభాగాలుగా తీసుకొనబడింది. ముద్రింపవలసిన వ్రాతప్రతులను పరిశీలించి సిద్ధంచేయటానికిగాను పేరుపొందిన రచయితలతో వివిధ కమిటీలు నెలకొల్పబడ్డాయి. ఈ కమిటీల కృషిని సమన్వయించటానికీ, ముద్రణ స్థాయివరకు సంబంధించిన ఏర్పాట్లను చూసుకొనటానికీ ప్రభుత్వం ఒక స్పెషల్ ఆఫీసర్‌ను నియమించినది. పుస్తకాల ముద్రణ ప్రభుత్వ ముద్రణాలయంలోనే జరుగగలదు.

ఆంధ్ర ప్రదేశ్‌లో ఆజాద్ స్మారక మందిరం

నిధి వసూళ్ళకు కమిటీ ఏర్పాటు

హైదరాబాద్, మార్చి 9

స్వర్గీయ మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ సంస్మరణార్థం తగిన స్మారక చిహ్నాన్ని నెలకొల్పటానికిగాను ఆంధ్రప్రదేశ్ తరపున ఒక స్మారక కమిటీ నెలకొల్పబడినది. జంటనగరాల లోని ప్రజలంతా కలిసి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన ఒక బహిరంగసభలో గవర్నర్ శ్రీ సచార్ పై కమిటీ ఏర్పాటును గూర్చి ఒక ప్రకటనచేశారు ఆజాద్ మృతికి సంతాపాన్ని వెల్లడిస్తూ సభలో తీర్మానం చేయబడినది. సభికులు అంతా రెండు నిమిషాలు నిశ్శబ్దాన్ని పాటించారు. ఎ. ఐ. సి. సి. నెలకొల్పిన కేంద్రఆజాద్ స్మారకకమిటీతో కలిసి వారి సూచనలను తీసుకొని రాష్ట్ర స్మారక కమిటీ స్మారక చిహ్నాన్ని నిర్మిస్తుంది. దీనికిగాను రాష్ట్రం అంతటా నిధులు వసూలు చేయటానికి కమిటీకి అధికారం ఇవ్వబడింది. రాష్ట్ర గవర్నర్ శ్రీ సచార్ రాష్ట్ర కమిటీ ప్రధాన పోషకులుగా ఉంటారు. సహకారమంత్రి శ్రీ మెహిదీ నవాజ్ జంగ్ అధ్యక్షులు; హైదరాబాద్ మేయర్ శ్రీ కిషన్‌లాల్, యూనస్ సలీమ్ కన్వీనర్లు.

కమిటీలో సభ్యులు: శ్రీ యుతులు నీలం సంజీవరెడ్డి; ముఖ్య మంత్రి, కె. వి. రంగారెడ్డి, హోం మంత్రి, వి. విశ్వనాథరావు; సికింద్రాబాద్ మేయర్, నవాబ్ జహీర్ యార్ జంగ్, రాజా గోవర్ధన్ లాల్ పిట్టీ, డాక్టర్ పట్టాభి సీతారామయ్య, ఉస్మాన్ అలీఖాన్, ఖాన్ సాహెబ్ దోస్తు మహమ్మద్ అల్లాడిన్ పద్మభూషణ్ మాడపాటి హనుమంతరావు, అబ్దుల్ కలామ్ బాబూఖాన్, ఉస్మాన్ అలీఖాన్.

హిందీ శబ్దం వ్యుత్పత్తి!

రాజాజీ వివరణ

కలకత్తా, మార్చి 9

హిందీ అనేది "స్థానిక పదం" కాదని శ్రీరాజగోపాలాచారినేడిక్కడ అన్నారు.

తమ సన్మానార్థం నేడిక్కడ జరిగిన ఒక సభలో హిందీ అనే పదానికి వ్యుత్పత్తిని వివరిస్తూ శ్రీ రాజాజీ "ప్రాచీన కాలంలోపర్షియన్‌లు భారతదేశానికి వచ్చి నప్పుడు ఇక్కడ ఆదివాసులు మాట్లాడే భాషకు వారావేరు పెట్టారని" అన్నారు. (పెద్దనవ్వు).

ఇంగ్లీషు మన 'డఫేదారు'

కలకత్తా, మార్చి 9

'ఇంగ్లీషు మన డఫేదారు, లేక రాజ్యాంగ ముఖ్యవౌకరు' కలకత్తాలో జరిగిన ఒక సన్మాన సభలో శ్రీ రాజాజీ నిన్నటిదినం ఇంగ్లీషును గూర్చి అన్న మాటలు ఇవి:

రాజాజీ ఇంకా ఇలా అన్నారు.

"మన అభిప్రాయాలను ఒకరి నుంచి మరొకరికి బట్వాడా చెయ్యటానికి ఇంగ్లీషును బాటోతుగా చేసుకొందాం. రాజ్యాంగ ముఖ్యవౌకరు వేషధారణలో ఆయనకంటె డాంబికంగా కాన రావచ్చు. ఐతేనేం వౌకరు వౌకరే. అతడు వౌకరుగానే ఉంటాడు. జాతీయభాషగా ఇంగ్లీషు ప్రజలు ఒకరినొకరు అర్థంచేసుకొనేటట్టుగా మనందరికీ సేవ చేయాలి."

4,600 సంవత్సరాలనాటి దేవదారు వృక్షం

వాషింగ్టన్, మార్చి 9

కాలిఫోర్నియా శ్వేతపర్వతాలలో 4,600 సంవత్సరాలనాటి దేవదారు వృక్షం ఇంకా పుష్టిగానే కనబడుతున్నదని నేషనల్ జియోగ్రాఫిక్ మాగ్జైన్ తెల్పుతున్నది. ఈ పురాతన వృక్షం ఉన్న తోపులో 400 సంవత్సరాలకు పైబడి వయస్సుగల వృక్షాలు ఇంకా 17 ఉన్నవి ఆ వృక్షాలమానుల పొరలనుబట్టి వాటివయస్సు నిర్ణయించబడిందని ఆ పత్రిక వ్రాసింది.

ఆయుర్వేద వైద్యసంస్థలకు ప్రభుత్వ ప్రోత్సాహం

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిహామీ

విజయవాడ, మార్చి 6

"రాష్ట్రంలో ప్రజల అవసరాలకు తగినంతమంది వైద్యులు దొరకడంలేదు. ఈ కొరతవల్ల యేర్పడిన యిబ్బందిని నివారించేందుకు ఆయుర్వేద విద్యా సంస్థలు చాలాసహాయం చేయవచ్చును" అని ముఖ్యమంత్రి శ్రీనీలం సంజీవరెడ్డి నిన్న యిక్కడ శ్రీ వెంకటేశ్వరఆయుర్వేద కళాశాల సంస్కృత పాఠశాలల 35 వ వార్షికోత్సవాన్నీ, ఈకళాశాల పట్టభద్రుల 11 వ వార్షికోత్సవాన్నీ ప్రారంభిస్తున్న సమయంలో ఉద్ఘాటించారు.

"నేడు ప్రభుత్వంక్రింద 1200 మంది డాక్టర్లువున్నారు. వీరంతా అలోపతి వారే. వారుఎక్కువగా పట్టణాలలోనే వున్నారు. పల్లెప్రజలకు అలోపతి విధానం తగినంతసహాయం చేయలేక పోతున్నది మనరాష్ట్రజనాభా మూడు కోట్ల ముప్పదిలక్షలు. వారికి 1200 మంది డాక్టర్లు ఏమిసరిపోతారు? వేలాది వైద్యులు కావాలి. ప్రభుత్వం యిటీవల డాక్టర్ల కొరకు ప్రకటన చేసింది. కాని 75 మందికన్న ఎక్కువ అభ్యర్థులు రాలేదు. ఇతర రాష్ట్రాలవారు 15 మంది దరఖాస్తుచేశారు. వారు వయస్సు ఎక్కువగా వున్నవారైనా సరే వారిని వుద్యోగంలోకి తీసుకోవాలని ప్రభుత్వంసంకల్పించింది ఇట్టి స్థితిలో రాష్ట్రంలో వైద్యుల కొరతను తీర్చేందుకు ఆయుర్వేద విద్యాసంస్థలు సహాయం చేయవచ్చును. ఈ కళాశాలలో యీ సంవత్సరం 50 మంది విద్యార్థులు ఆయుర్వేదం అభ్యసిస్తున్నారని విని సంతోషిస్తున్నాను. ఆయుర్వేదానికి ప్రభుత్వ అభిమానం కలదనీ, మీకు తగిన ప్రోత్సాహం యివ్వగలమనీ చెప్పడానికే నేను ప్రత్యేకంగా నేడు యిక్కడికివచ్చాను.

"పెదరాబాడులో ఒకఆయుర్వేద కళాశాల వున్నది. దానిని ప్రభుత్వం స్వాధీనపరచుకొన్నది. కాని ఆ కళాశాల దానికంటే యెంతో ముందుగా ప్రారంభింపబడి కేవలం వ్యక్తుల అభిమానంతోనే 95 సంవత్సరాలుగా కృషి చేస్తున్నందుకు మీ పాలక వర్గాన్ని అభినందిస్తున్నాను.

"ఆయుర్వేదాన్ని ఉద్ధరించవలసిందిగా ప్రజలేనని చెపుతూ, ప్రభుత్వం చేయగలిగిందల్లా యింకా నాలుగు ఆయుర్వేద ఆసుపత్రులు తెరవవచ్చును. ఆయుర్వేద కళాశాలలను గుర్తించవచ్చును. ఆయుర్వేద బోర్డును నియమించవచ్చును. అంతకంటె ప్రభుత్వం యేమీ చేయలేదు. పూర్వం ఆయుర్వేదానికి ప్రభుత్వ ఆదరణ వుండేది బిటిషు హయాంలో ఆ స్థానాన్ని అలోపతి ఆక్రమించుకుంది. పరాయి నాగరికతా వ్యామోహంవల్లగూడా ప్రజలలో ఆయుర్వేదాభిమానం తగ్గిపోయింది. ఆయుర్వేదానికి అనాదరణ జరుగుతున్నది. ఆ సాధ్యమైన రోగాలు ఆయుర్వేదంవల్ల కుదర్చవచ్చును. ఇప్పటి ప్రజాస్వామ్యంలో ప్రజలు తమ లౌకిక ప్రకారం యే వైద్య విధానాన్నైనా అనుసరించవచ్చు ప్రభుత్వం యే విధానాన్నిగూడా బలవంతంగా ప్రజలమీద రుద్దదేదిలేదు. నేడు ప్రజలే రాజులు. ఆయుర్వేదాన్ని ఉద్ధరించవలసిందికూడా ప్రజలే. కనుక ఆయుర్వేదాన్ని ప్రజలలో యింకా వ్యాపకంలోకి తీసుకొనిపోవాలి ప్రజలకు నమ్మకం కలిగించాలి. అందుకుగాను ఆయుర్వేదంలో పరిశోధన అభివృద్ధి కావాలి. ఆయుర్వేదౌషధాల గుణం వృద్ధి చేయడానికి మార్గాలు కని పెట్టాలి. ఈ కళాశాల విద్యార్థులూ, ఇతర ఆయుర్వేద వైద్యులూ యింకా శక్తివంతంగా పని చేయాలి' అని ఉద్బోధించారు.

ఈ వార్షికోత్సవాలకు అధ్యక్షత వహించుట కంగీకరించిన ఆంధ్రప్రదేశ్ శాసన సభాధ్యక్షులు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు పంతులుగారు స్వల్ప అస్వస్థత కారణంగా రాజాలకపోయిందున, పార్లమెంటు సభ్యులు డాక్టరు కె. అచ్చమాంబ సభకు అధ్యక్షత వహించారు

ప్రథమంలో కళాశాల పాలక సంఘాధ్యక్షులు రావుబహదూర్ లక్కరాజు పంతులు శ్రీ సంజీవరెడ్డిగారికి, డాక్టర్ అచ్చమాంబగారికి, విశిష్టగృహ డాక్టరు ఆచంట లక్ష్మీపతిగారికి, పట్టభద్ర సంఘాధ్యక్షులు ఆయుర్వేదాచార్య శ్రీవిష్ణుభట్ల రామకృష్ణశాస్త్రిగారికి సుస్వాగతం చెప్పారు.

కళాశాల ప్రిన్సిపాల్ డాక్టరు నోరి వెంకటేశ్వరశాస్త్రి కళాశాల వార్షిక నివేదికలో జిల్లాబోర్డులు, పైగ్రేటు సంస్థలకు సహాయం యివ్వకూడదనే నిషేధాన్ని యీ సంస్థ విషయంలో తొలగించాలనీ, యీ సంస్థ ఆర్థిక స్థితికి అన్ని విధాలా తోడ్పడాలనీ, ప్రభుత్వాన్ని కోరారు. విద్యార్థుల వసతి గృహము, ఇన్‌పేషెంటు ఆసుపత్రి, మూలికావనము, పీటికై పి. డబ్ల్యు.డి. వారు యిచ్చిన స్థలములో భవనసిర్మాణాలకు అనుమతినివ్వవలసినదిగా గూడా కోరారు.

ఆయుర్వేద బోర్డు అధ్యక్షులు విశ్రత్న డాక్టరు ఆచంట లక్ష్మీపతిగారు స్వాగతోపన్యాసం యిచ్చి, పట్టప్రదానం చేసి, బహుమతులు పంచిపెట్టారు.

ఈ కళాశాలాధికారులు ప్రకటించిన ప్రజ్ఞాసంచికను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు.

పట్టభద్రసంఘాధ్యక్షులుఆయుర్వేదాచార్య శ్రీ విష్ణుభట్ల రామకృష్ణశాస్త్రిగారు తమ ప్రసంగములో ఆయుర్వేదాభివృద్ధి మార్గాలనూ, యూనిట్ మెడికల్ ప్రాక్టీషనర్లుగా పని చేస్తున్న వైద్యుల యిబ్బందులను సవరించవలసిన ఆవశ్యకతనూ, వివరిస్తూ పట్టభద్రులందరూ కళాశాల సంఘ సభ్యులుగా చేరి తమ మాతృ సంస్థయభివృద్ధికి తోడ్పడవలసినదిగా కోరారు.

డాక్టర్ నోరి లక్ష్మీకాంతశాస్త్రిగారు వందన సమర్పణ చేశారు.

ఆంగ్లాన్ని జాతీయ భాషగ చెయ్యాలి

కలకత్తాలో రాజాజీ ప్రసంగం

కలకత్తా, మార్చి 9

నవీన శాస్త్రజ్ఞానం, టెక్నిలాజికల్ జ్ఞానము ఇప్పుడు ప్రపంచంలో అతి శీఘ్రంగా అభివృద్ధి అవుతున్నదనీ, దానితో సమంగా మనంగూడా అభివృద్ధికావాలంటే ఇంగ్లీషును జాతీయ భాషగా ఉంచడం అన్యావసరమనీ వృద్ధ రాజకీయవేత్త శ్రీ సి. రాజగోపాలాచారిగారు ఈ రోజున ఇక్కడ అన్నారు.

కలకత్తాలో నివసించే దాక్షిణాత్యులందరు కలిసి తమ గౌరవార్థమై చేసిన విందులో 5 వేలమంది సమక్షమున శ్రీ రాజగోపాలాచారి గారు ఉపన్యసిస్తూ ఇంగ్లీషు భాషను జాతీయ భాషగా మనం అంగీకరించినట్లయితే అందుకు కారణం మన స్వకీయవాంఛ స్వతఃసిద్ధమైన ఇంగ్లీషు భాష విలువే నని అన్నారు. హిందీ వాదులు హిందీ జాతీయ భాష కావాలని కేక పెట్టినట్లయితే దక్షిణ భారతంలోని ప్రజలు అది జాతీయభాష కాగూడదని మరింత గట్టిగా కేకలు వేయగలరని ఆయన హెచ్చరించారు (రాజ్యాంగ విధానంలో ఉదహరించబడిన తక్కిన 18 ప్రాంతీయ భాషలతోపాటు హిందీ కూడా ఒక ప్రాంతీయభాషమాత్రమే. ఒకానొక భాష మాట్లాడేవారి సంఖ్య హెచ్చునే కారణం చేత ఆ భాషకు బలవంతంగా జాతీయ భాష చేయబిలులేదు'అని ఆచారిగారు ప్రకటించారు.

హిందీనిజాతీయభాషగాగాని,యూనియన్ అధికార భాషగాగాని అంగీకరించడంవల్ల అనేక నష్టాలున్నాయని ఆయన అన్నారు.

సారస్వత,విజ్ఞాన,టెక్నిలాజికల్ రంగాలలో ప్రపంచంలోజరుగుతున్న అభివృద్ధినిగూర్చిఆయనప్రస్తావిస్తూ,సామాజికమైన ఇంగ్లీషుగ్రంథాలనుహిందీలోనికి అనువదించడానికి బ్రహ్మాండమైన అనువాద కార్యక్రమాన్ని ప్రారంభించవలసి వస్తుందనీ, ఈ తర్జుమాలలో అనేక తప్పులు దొర్లుతవనీ, శాస్త్రజ్ఞానానికి సంబంధించిన విషయాల్లో తప్పులు పడినట్లయితే ప్రజల ప్రాణాలకు మోసంకలుగుతుందనీఅన్నారు 'ఈ అణ్వస్త్రాలయుగంలో రాకెట్ యుగంలో ప్రజలకు నమ్మకం కలిగించాలి. అందుకుగాను ఆయుర్వేదంలో పరిశోధన అభివృద్ధి కావాలి. ఆయుర్వేదౌషధాల గుణం వృద్ధి చేయడానికి మార్గాలు కని పెట్టాలి. ఈ కళాశాల విద్యార్థులూ, ఇతర ఆయుర్వేద వైద్యులూ యింకా శక్తివంతంగా పని చేయాలి' అని ఉద్బోధించారు.

ఈ వార్షికోత్సవాలకు అధ్యక్షత వహించుట కంగీకరించిన ఆంధ్రప్రదేశ్ శాసన సభాధ్యక్షులు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు పంతులుగారు స్వల్ప అస్వస్థత కారణంగా రాజాలకపోయిందున, పార్లమెంటు సభ్యురాలు డాక్టరు కె. అచ్చమాంబ సభకు అధ్యక్షత వహించారు

ప్రథమంలో కళాశాల పాలక సంఘాధ్యక్షులు రావుబహదూర్ లక్కరాజు పంతులు శ్రీ సంజీవరెడ్డిగారికి, డాక్టర్ అచ్చమాంబగారికి, విశిష్టగృహ డాక్టరు ఆచంట లక్ష్మీపతిగారికి, పట్టభద్ర సంఘాధ్యక్షులు ఆయుర్వేదాచార్య శ్రీవిష్ణుభట్ల రామకృష్ణశాస్త్రిగారికి సుస్వాగతం చెప్పారు.

కళాశాల ప్రిన్సిపాల్ డాక్టరు నోరి వెంకటేశ్వరశాస్త్రి కళాశాల వార్షిక నివేదికలో జిల్లాబోర్డులు, పైగ్రేటు సంస్థలకు సహాయం యివ్వకూడదనే నిషేధాన్ని యీ సంస్థ విషయంలో తొలగించాలనీ, యీ సంస్థ ఆర్థిక స్థితికి అన్ని విధాలా తోడ్పడాలనీ, ప్రభుత్వాన్ని కోరారు. విద్యార్థుల వసతి గృహము, ఇన్‌పేషెంటు ఆసుపత్రి, మూలికావనము, పీటికై పి. డబ్ల్యు.డి. వారు యిచ్చిన స్థలములో భవనసిర్మాణాలకు అనుమతినివ్వవలసినదిగా గూడా కోరారు.

ఆయుర్వేద బోర్డు అధ్యక్షులు విశ్రత్న డాక్టరు ఆచంట లక్ష్మీపతిగారు స్వాగతోపన్యాసం యిచ్చి, పట్టప్రదానం చేసి, బహుమతులు పంచిపెట్టారు.

ఈ కళాశాలాధికారులు ప్రకటించిన ప్రజ్ఞాసంచికను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు.

పట్టభద్రసంఘాధ్యక్షులుఆయుర్వేదాచార్య శ్రీ విష్ణుభట్ల రామకృష్ణశాస్త్రిగారు తమ ప్రసంగములో ఆయుర్వేదాభివృద్ధి మార్గాలనూ, యూనిట్ మెడికల్ ప్రాక్టీషనర్లుగా పని చేస్తున్న వైద్యుల యిబ్బందులను సవరించవలసిన ఆవశ్యకతనూ, వివరిస్తూ పట్టభద్రులందరూ కళాశాల సంఘ సభ్యులుగా చేరి తమ మాతృ సంస్థయభివృద్ధికి తోడ్పడవలసినదిగా కోరారు.

డాక్టర్ నోరి లక్ష్మీకాంతశాస్త్రిగారు వందన సమర్పణ చేశారు.

మెట్రిక్ పరీక్షలకు వెళ్లిన వయోవృద్ధుడు

వారణాసి, మార్చి 9

బెంగుళూరు నివాసి అయిన 69 సంవత్సరాల వయోవృద్ధుడు ప్రస్తుతం ఇక్కడ జరుగుతున్న మెట్రిక్ పరీక్షలలో పాల్గొంటున్నాడు. ఇంత వయస్సు చెల్లిన మనిషి మెట్రిక్ పరీక్షలలో పాల్గొనటం కాశీ విశ్వవిద్యాలయం చరిత్రలో ఇదే ప్రథమం

ఇతని పేరు డేవిస్. వృత్తిరీత్యా హోమియోపతి వైద్యం. కొడుకు కెనడాలో వ్యాపారం చేస్తున్నాడు కుమార్తె లండన్ విశ్వవిద్యాలయంలో వైద్యశాస్త్రంలో పరిశోధన చేస్తున్నది. 19 మంది కుటుంబీకులతో కలిసి శ్రీ డేవిస్ ఇక్కడికి వచ్చారు.

బెంగుళూరులోని ఒక ట్యుటోరియల్ స్కూల్‌లో ప్రతిరోజు అక్కడికి వెళ్లి చదివి పరీక్షలకు కట్టినట్టు ఆయన అన్నారు.

ఆహారం కంటే ఆయుధాలే ముఖ్యం

పాకిస్తాన్ నేషనల్ అసెంబ్లీలో నూన్ ప్రసంగం

కరాచీ, మార్చి 8

"కేవలం మనబలంవల్లనే కాశ్మీర్‌కు స్వాతంత్ర్యం లభించింది ఎంత ఖర్చు వచ్చినా సరే మనరక్షణకు బలం పెంపొందించుకోవాలి" అని కాశ్మీర్ వ్యవహారాల మంత్రిత్వశాఖ గ్రాంట్ల డిమాండుపై చర్చకు సమాధానమిస్తూ పాకిస్తాన్ ప్రధానిమాలిక్ ఫిరోజ్ ఖాన్ నూన్ నేడు నేషనల్ అసెంబ్లీలో అన్నారు.

కాశ్మీర్ సమస్య పరిణామం మీద పాకిస్తాన్ విదేశాంగ విధానం ఆధారపడి ఉంటుందనీ, అవసరమైతే విధానం మార్చవచ్చునని శ్రీ నూన్ అన్నారు. వచ్చే ఏప్రిల్ నెలలో డాక్టర్ గ్రాహం భద్రతా సమితికి సమర్పించనున్న నివేదిక వల్ల కాశ్మీర్ సమస్య పరిష్కారం కాగలదని కొందరు ఆశ కనిపిస్తున్నదని కూడా శ్రీ నూన్ అన్నారు.

పాకిస్తాన్ అసెంబ్లీ చర్చలలో పెక్కుమంది "పోరాటం" పై పుంఖానుపుంఖముగా చూపిస్తున్నారనీ, తన సమాధానంలో శ్రీ నూన్ కూడా ఇదేవిధంగా ప్రవర్తించాడనీ ఇక్కడ పరిశీలకులు భావిస్తున్నారు.

1959 వ సంవత్సరం నుండి అమెరికా సైనిక సహాయం ఆపివేయవచ్చునన్న పుకార్లను ఉదహరించి, నిజంగా అమెరికా సైనిక సహాయం ఆపివేస్తే పాకిస్తాన్ తన స్వాతంత్ర్యం ప్రమాద పరిస్థితులలో ఉన్నట్లు భావించగలదనీ, ఇతర దేశాలతో పాకిస్తాన్ చేసుకొన్న ఒప్పందాలూ, సంధులూ రద్దుచేసుకొని బయటపడ గలదనీ, శ్రీ నూన్ అన్నారు.

"మనం బిచ్చగాళ్ళం. అయితే మనకు చెన్న అక్కర లేదు. మనకు కావలసింది తుపాకులు మాత్రమే" అన్నారాయన. ఒక వేళ గ్రామాంతర్యుద్ధం తలెత్తకపోతే ఏమి చేయాలన్న విషయం తరువాత చెప్పగలననీ, పెత్తనాన్నులు చెల్లించి సైనికబలం వృద్ధి చేసుకోవాలని శ్రీ నూన్ అన్నారు. పాక్ ప్రధాని ప్రసంగాన్ని ప్రతిధ్వనిస్తూ మాట్లాడిన వారిలో మాజీ ప్రధాని చౌదరి మహమ్మదలీ, ముస్లిం లీగ్ నాయకుడూ, మాజీ రక్షణ మంత్రి అయిన మియాన్ ముస్తాక్ దౌలతానాలు

పటిష్ట పైన పునా దులపై మండల కమిటీల నిర్మాణం

కాంగ్రెస్ అధ్యక్షుడు ఢేబర్ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, మార్చి 9

పార్లమెంటులోని కాంగ్రెస్ సభ్యులు ఈరోజున ఇక్కడ ఒకరోజు సమావేశంలో పార్టీ నిర్మాణ కార్యక్రమాన్ని ప్రత్యేకించి మండల కాంగ్రెస్ కమిటీల స్థాయిలో మరుకుగా సాగించటానికి సంబంధించిన విషయాలపై అధ్యక్షుడు ఢేబర్‌తో చర్చలు జరిపారు.

పార్టీ సభ్యులు తమలోఉన్న ముఖ్య విభేదాలను విస్మరించి నిర్మాణ కార్యక్రమానికై తమ కాలాన్ని వినియోగించవలసినదిగా శ్రీ ఢేబర్ వారికి విజ్ఞప్తి చేసినట్టు తెలుస్తున్నది.

పార్లమెంటులోని కాంగ్రెస్ సభ్యులు వెలలో అధమం ఒక వారం రోజులపాటు తమ తమ నియోజకవర్గాలలో పార్టీ నిర్మాణ కార్యక్రమాలలోగాని, అభివృద్ధి కార్యక్రమాలలోగాని పాల్గొనాలని ఆయన అన్నారు. తమ నియోజకవర్గాలలో జరిగే వివిధ సాంఘిక-కార్యక్రమాలతో సంబంధం పెట్టుకొనటం ద్వారా ప్రజలతో సాన్నిహిత్యాన్ని పెంపొందించుకోవాలనిఆయనఅన్నారు. కాంగ్రెస్ మాత్ర సిద్ధాంతాలపని అమలులో పెట్టాలంటే ముందు మండల కాంగ్రెస్ కమిటీలను సరిష్టమైన పునాదులపై నిర్మించటం అత్యావసరమని కూడా ఆయన అన్నారు.

కాంగ్రెస్ సంస్థను పునరుజ్జీవింపజేయడానికి సంబంధించి ఒక నిర్దిష్టమైన కార్యక్రమాన్ని రూపొందించుకోవటానికాను శ్రీ ఢేబర్ త్వరలోనే ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుల, కార్యదర్శుల సమావేశాన్ని ఏర్పాటు చేయదల్చుకొన్నట్టు కూడా తెలుస్తున్నది.

బీదర్ జిల్లా మేజిస్ట్రేట్
(మైసూర్ రాష్ట్రం)

వారు ఈవిధంగా వ్రాస్తున్నారు; ప్రసిద్ధ డాక్టర్ లక్ష్మణ్ గారిచే నా కండ్లను పరీక్ష చేయించుకున్నాను. వారు నాకు కండ్లద్దాలను ఇచ్చారు. అవి చాలా ఉపయోగకరంగా ఉన్నాయి. కండ్ల పరీక్ష చేయించుకునేందుకు వచ్చే రోగులందరికీ వీరు చేతనైన సహాయం చేస్తారు. నవీన పరికరాలతో ఉన్న వీరి పోయాములు ప్రజలకు సహాయకారులు. ప్రజల సంక్షేమం కొరకు వీరు చేసే సేవకు అభినందనీయులు. వీరి పోయాములకు రాకముందు ఇతర పోయాములకు సందర్శించాను. కాని హైదరాబాద్, నిజాంషాహిరోడ్‌లో వున్న వీరి "జనతా ఆప్టిక్స్" లోని ప్రశాంత వాతావరణం ఎక్కడా చూడకపోవడమే గాకుండా చాలా సంతృప్తినిచ్చింది. వీరిచ్చే కంటిఅద్దాలలో అద్భుతమైన పనితనం ఉంది.

(సం) శ్రీ రహీం అహమద్
తేది 2-10-1957

(Khan&Sons)

SEXA
PLEASURE
LEUCORRHOEA CURE

సెక్సా ప్లెజరు—లుకోరియా క్యూర్
(తెల్లబట్ట) వివాహిత స్త్రీలకు మాత్రమే కునుమ వ్యాధిని నివారించి స్త్రీ మర్మావయవ కండరాలను బలపరచును. ఫలితములు గ్యారంటీ. స్టాకిస్టులు: కింగ్ అండ్ కో. నయాపూల్, హైదరాబాద్ సోల్ ఏజంట్లు బర్గన్‌ఖర్ (రిజిష్టర్డ్) ఫోన్ నెం. 5737

ఉస్మానియాబజార్, హైదరాబాద్ - 2
(Khan & Sons)

6 వ సంయుక్త వారం!

నర్గిస్, ఒలెగ్, పద్మిని, బలరాజ్ సాహనీ
దేవిద్, పృథ్వీరాజ్, మనోజ్‌కుమార్ కృష్ణ
దీపక్ హైదరాబాద్
అటల సమయాలు: 6-30, 9-30
— నేషనల్ ఆర్ట్ పిక్చర్స్ రిలీజ్ —
(Cima)

తెలంగాణా అభివృద్ధికి ప్రతి వ్యక్తి బాధ్యత వహించాలి

ఖమ్మం కళాశాల వార్షికోత్సవంలో పట్టాభి ఉద్బోధ

ఖమ్మం, మార్చి 9

మహత్తరమైన త్యాగాలు చేసి సాధించిన స్వాతంత్ర్యాన్ని గౌరవించే బాధ్యత, రక్షించే బాధ్యత తమపైన్నదని ప్రతివాడూ భావించాలని మధ్యప్రదేశ్ మాజీ గవర్నర్ శ్రీ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు ఈ రోజున ఇక్కడ ఉద్బోధించారు.

బి.జి.ఎన్. ఆర్ కళాశాల వార్షికోత్సవాలకు డా॥ పట్టాభి సీతారామయ్యగారు అధ్యక్షత వహిస్తూ తెలంగాణాలో బీదతనాన్ని, ప్రజల ఋణగ్రస్తతను, నిరక్షరాస్యతను పోకార్చడానికి ప్రతివాడూ కృషి చేయాలని ఉద్బోధించారు.

తనకు తెలిసినంత వరకు తెలంగాణా చాలా వెనుకబడి ఉన్నదని చెప్పుతూ ఆయన ఇలా అన్నారు. "ఇక్కడ వ్యవసాయ దారులకుఋణ బాధ హెచ్చుగా ఉన్నది. పావుకార్లకు వారు విపరీతమైన వడ్డీ చెల్లిస్తున్నారు. ధాన్యం రూపంలో, అసలుకు ఇబ్బడి చొప్పున వడ్డీ చెల్లించే పద్ధతి ఇక్కడ అమలులో ఉన్నది. వ్యవసాయదార్లనాశనానికి ఈ పద్ధతి కారణభూతమౌతున్నది. ఈ విషయాన్ని గూర్చి ప్రభుత్వం శ్రద్ధవహించాలి. రెండవది తెలంగాణా ప్రజలలో విశేషభాగం నిరక్షరాస్యులుగా ఉన్నారు. నిరక్షరాస్యతను నిర్మూలించడానికి పదేండ్లుగా ప్రభుత్వం కృషిచేస్తున్నది. 100 కి 16 వంతులను అక్షరాస్యులుగా చేయగలిగామని అంటున్నారు. విద్యాధికులు విద్య లేని తమ పొరుగువారికి విద్య నేర్పడానికి పూనుకోవాలి. విద్యార్థులు బాగా చదివి పరీక్షలలో మార్కులు బాగా తెచ్చుకోవాలి. పాసు కావడానికి అవసరమైనన్ని మార్కులతో వారు సంతృప్తి చెందకూడదు. ఐ. ఏ ఎస్, ఐ.పి. ఎస్ ముస్సగు పరీక్షలకు అర్హత కలుగజేసేటన్ని మార్కులు వారుసంపాదించాలి సభలో ఉపన్యాసాలన్నీ విదేశీయభాషలన ఇంగ్లీషులోనే జరుగుతున్నవి భాషా ప్రయుక్త రాష్ట్ర విభజనకు పోరాడినమనంప్రాంతీయభాషమనుభృద్ధిచేయటం అత్యవసరం" అని డాక్టర్ పట్టాభి అన్నారు

ఈ కళాశాల స్థాపనకు డా॥ పట్టాభి సీతారామయ్యగారు సంతోషం వెలబుచ్చి కళాశాలకు భూరివిరాళమిచ్చిన శ్రీ ఘంటాల నారాయణరావుగారిని, కళాశాల సంస్థాపనకార్యులు శ్రీ బి. సత్యనారాయణ రావుగారినీ అభినందించారు. హైదరాబాదు ముఖ్యమంత్రి పదవినుండి విరమించే లోపుగా తెలంగాణాలో 8 కళాశాలలను స్థాపించిన ప్రస్తుత కేరళ గవర్నరు శ్రీ బి. రామకృష్ణరావుగారికి ఆయన జోహారులు అర్పించారు.

సభా ప్రారంభమున శ్రీ ఘంటాల నారాయణరావుగారు విద్యార్థియూనియన్ అధ్యక్షులు శ్రీ బి వెంకటేశ్వరరావుగారు డా॥ పట్టాభిని పుష్పమాలాలంకృతునిగా చేశారు.

కళాశాల ప్రిన్సిపాలు శ్రీ చల్లా సత్యనారాయణగారు కళాశాల నివేదికను చదివారు. కళాశాల కమిటీ ఉపాధ్యాయులు శ్రీ బి. సత్యనారాయణ రావుగారు ప్రసంగించారు

తరువాత జరిగిన సాంస్కృతికకార్యక్రమంలో శ్రీ బి. వెంకటేశ్వరరావు, శ్రీ బి సత్యనారాయణ, శ్రీ రామారావు, శ్రీ అక్బర్ పాషా, శ్రీమతి పద్మశ్రీ కె. లక్ష్మి, శ్రీమతి కుమారి భోగేశ్వరీలకు బహుమతులు లభించాయి. క్రీడలలో శ్రీ రామనరసింహారెడ్డికి బహుమతిలభించింది. డా॥ పట్టాభి బహుమతులు పంచారు

కళాశాల విద్యార్థులు 'ఎస్పుడూ అంతే' 'పరువుకోసం' అనే నాటకాలు ఆడి ప్రేక్షకులకు ముదము చేకూర్చారు.

శ్రీ కే. వి. ఎల్ నరసింహారావు గారి వందన సమర్పణతో ఉత్సవం ముగిసింది.

సగరంలో కార్మిక యూనియన్ల ప్రతినిధుల సభ

హైదరాబాద్, మార్చి 9

కార్మిక సమస్యలను విచారించడానికాను మార్చి 16వ తేదిన ప్రతాపగిర్జీ కోఠీలో కార్మిక యూనియన్ల ప్రతినిధుల సభ జరుగుతుంది. ఈ సభకు తెలంగాణా, ఆంధ్ర ప్రాంతాల కార్మిక యూనియన్ల ప్రతినిధులు, ప్రభుత్వ పారిశ్రామిక సంస్థల, ఇతర పారిశ్రామిక సంస్థల ప్రతినిధులు కూడా హాజరవుతారు.

కార్మికుల వేతనాలు, పనిపరిస్థితులు, ప్రభుత్వం వారి కార్మికవిధానం మొదలైన విషయాలను గూర్చి విచారణ జరుగుతుంది.

చవుక రేడియో సెట్లు ఉత్పత్తి

శ్రీ ఆర్. కె. రామధ్యాని సూచనలు

తెనుగుపూరు, మార్చి 9

ఆలిండియా రేడియోకు అవసరమైన ప్రసారక యంత్రాలను ప్రటాను మీటర్లు ఉత్పత్తి చేయడానికి భారత ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ సంస్థకు ఏర్పాట్లు చేయడానికి కేంద్ర ఆకాశవాణి, సమాచార మంత్రిత్వశాఖ విశేషాసక్తితో వున్నదని ఆ మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ ఆర్. కె. రామధ్యాని నేడిక్కడ వెల్లడించారు. శ్రీ రామధ్యాని న్యూఢిల్లీ నుంచి నేడిక్కడికి వచ్చారు. భారత దేశంలోని రేడియో పారిశ్రామికుల సహకారంతో చవుక రేడియో సెట్లను ఉత్పత్తి చేయడానికి కూడ ప్రభుత్వం ఆసక్తితో వున్నదనీ, అందుకు ప్రయత్నం జరుగుతున్నదనీ కూడ శ్రీ రామధ్యాని చెప్పారు.

స్వల్ప ధర గల రేడియో సెట్లను ఉత్పత్తి చేసే విషయమై కేంద్ర ఆకాశవాణి, సమాచార మంత్రిత్వ శాఖ కొలది కాలంగా భారత దేశంలోని రేడియో పారిశ్రామికులతో సంప్రదింపులు జరుపుతున్నదనీ, అట్టి రేడియో సెట్లనైజు తదితర ప్రమాణాలను జాతీయ శాస్త్రీయ ప్రయోగ కేంద్రం వారి చేత రేడియో ఉత్పత్తి దార్లు ఆమోదించాలనీ ఆయన అన్నారు.

శ్రీ రామధ్యాని యింకా యిలా అన్నారు: "గ్రామాలలోని ఉమ్మడి రేడియో సెట్లకు ఆర్డర్లు యివ్వబడినవనీ, అవి పెద్ద మొత్తంలో ఉత్పత్తి కావలసి వున్నది కాబట్టి చవుకగా లభించ వచ్చును. అయినా, రేడియో సెట్ల ఖరీదు ఎక్కువగానే వుంటున్నది. ఉమ్మడి రేడియో సెట్లఖరీదు సుమారు 205 రూపాయలు వుంటున్నది. బ్యాటరీల ఖరీదు కూడ అందులో చేరివున్నది. అసలు సెట్టు సగటున 175 రూ.లుంటున్నది. ఇంతకంటె తక్కువ ఖరీదుకు సెట్లను ఉత్పత్తి చేయవచ్చును. అయితే ఉత్పత్తిదార్లు యీ విషయంలో ఉత్సాహంతో పూనుకోవలసి 1957 సెప్టెంబరు 6 వ తేదీన జరిగిన సంఘాల సంఘం సమావేశంలో రేడియో పరిశ్రమకు ప్రభుత్వం ఏ విధంగా సహాయంచేయగలదో ఒక మెమొరాండము పంపమని ఉత్పత్తి దారులను కోరడం జరిగింది. అయితే యింతవరకూ అట్టిది ఏమీ జరగలేదు.

ప్రభుత్వ కృషి

రేడియో ప్రసారాలను శ్రోతలకు చవికగా అంద చేసే విధానాలను గురించి ప్రభుత్వం శ్రద్ధగా పరిశీలిస్తున్నది. స్థానిక ప్రసార యంత్రాలను నెలకొల్పడం వల్ల చిన్న వాట్సులుగల సెట్లు, క్రిస్టల్ సెట్లను వాడవచ్చును స్థానికంగా నెలకొల్పబడే ప్రసారక యంత్రాలు ముఖ్యరేడియో కేంద్రమండి కార్యక్రమాలను ప్రసారం చేస్తాయి. నగరాలలో రేడియో సెట్ అవసరంలేకుండా, లౌడుస్పీకరు కనెక్షనుకల్పించి, రేడియో సౌకర్యాలను విస్తరింప చేయవచ్చును.

ఈ విధానాలన్నింటినీ ప్రభుత్వం పరిశీలించి, అందులో ఆచరణయోగ్యమైన పద్ధతిని నిర్ణయించాలి. రేడియో సెట్లను ఎక్కువ చేయడానికి ఆలిండియా రేడియో విధానాన్నిగురించి సాంకేతిక పరిశీలనలు జరపడానికి ఒక విదేశ సాంకేతిక ప్రవీణునినహాయం స్వీకరించబడనున్నది. దేశంలో రేడియోల ఉత్పత్తినిగురించికూడ సమగ్ర పరిశీలనలు జరుగుతున్నాయి. విదేశాలలో రేడియో పారిశ్రామికుల తోడ్పాటుతో ఇది సాధ్యం కాగలదు. విదేశ రేడియో పారిశ్రామికులు ఒక ప్రతినిధివర్గాన్ని భారతదేశానికి పంపవచ్చు.

ట్రాన్సిస్టర్ రకం రేడియోసెట్లను ప్రవేశపెడితే, గ్రామ ప్రాంతాలలో రేడియో ప్రసారాలను బాగావిస్తరింపజేయవచ్చును. ఇవి బ్యాటరీలనుంచిలభించే తక్కువ విద్యుచ్ఛక్తితో పనిచెస్తాయి. అయితే ఖరీదుమాత్రం ఎక్కువ.

తెనుగుపూరులో రేడియో విడిభాగాలను తయారుచేసేఫ్యాక్టరీ మనకు వున్నది. ట్రాన్సుమీటర్లను ఉత్పత్తి చేసే విషయమై ఆ ఫ్యాక్టరీ పాలకవర్గంతో చర్చలు జరుపబడగలవు.

అటవీ కంట్రాక్టర్ల ఇబ్బందులు

పరిష్కారానికి కమిటీ ఏర్పాటు

హైదరాబాద్, మార్చి 8

అడవి సరుకులను త్వరిత గతిని సరఫరా చేయడంలో వ్యాగన్ల కొరత వల్ల అటవీ కంట్రాక్టర్లు ఎదుర్కొనవలసి వస్తున్న ఇబ్బందులను వివరించే విషయంలో తగిన సలహాలను ఇవ్వటానికిగాను ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ముగ్గురు సభ్యులతో కూడిన ఒక కమిటీని ఏర్పాటు చేసినది. అడవుల చీఫ్ కన్సర్వేటర్ ఈ కమిటీ అధ్యక్షులు, సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ డివిజన్ కమర్షియల్ సూపరింటెండెంటు సభ్యుడు. థైర్‌మన్ ఎన్నుకొనేముందన సభ్యుడు కమిటి కార్యదర్శిగా ఉంటాడు.

వినోదయాత్రాభివృద్ధి సంస్థ

భారత ప్రభుత్వంచే ఏర్పాటు

న్యూఢిల్లీ, మార్చి 9

వినోద యాత్రాభివృద్ధికాగాను అధికారులు, అనధికారుల సహకారాన్ని సంపాదించేందుకూ, వారి కృషిని సమన్వయపరిచేందుకూ భారత ప్రభుత్వం వినోదయాత్రాభివృద్ధి సంస్థను నెలకొల్పింది.

విదేశాలనుంచి వచ్చే వినోదయాత్రికులు, స్వదేశ వినోద యాత్రికులకు తగు సౌకర్యాలను కల్పించి, వారిపర్యటనను సుఖవంతం చేయడానికి తీసుకోదగు చర్యలను గురించి యీ సంస్థ సలహా లిస్తుంది.

ఈ సంస్థచేసే సిఫార్సులు స్థాయిలోనే ఉంటాయి. సాధారణంగా యీ సంస్థ సిఫార్సు లన్నిటిని ప్రభుత్వం ఆమోదిస్తుంది. అయితే, ఏవైనా అభిప్రాయభేదాలు ఏర్పడిన విషయాలను గురించి ఆశాఖమంత్రికి తెలియజేసి, వారి అనుమతితోనే ఏవైనా కొన్ని సిఫార్సులను నిరాకరించడం జరుగుతుంది.

కేంద్ర ప్రభుత్వంలో రవాణా శాఖను నిర్వహిస్తున్న (కేబినెట్ హోదాగల) మంత్రి యీ సంస్థకు అధ్యక్షులుగా ఉంటారు. ఆ శాఖలో స్టేట్ మంత్రి, లేదా ఉపమంత్రి యీ సంస్థకు ఉపాధ్యక్షులుగా ఉంటారు.

కేంద్రప్రభుత్వం నియమించిన ఒక ఉద్యోగి యీ సంస్థకు కార్యదర్శిగా వ్యవహరిస్తారు. కొన్ని ప్రత్యేక సమస్యల పరిశీలనకుగాను యీ సంస్థకొన్ని ఉపసంఘాలను నియమించవచ్చును. ఈ సంస్థ కనీసం పాలునకొకసారైనా అధ్యక్షుడు నిర్ణయించిన స్థలంలో జరుగుతుంది.

1952 డిసెంబరులో నెలకొల్పబడిన వినోద యాత్రాభివృద్ధి కేంద్ర సలహా సంఘాన్ని తక్షణం రద్దుచేయాలని కూడా భారతప్రభుత్వంనిర్ణయించింది.

దండకారణ్య ప్రాంతంలో నిర్వాసులకు వసతి వాడలు

కలకత్తా, మార్చి 9

తూర్పు పాకిస్తాన్ నుంచి వచ్చే శరణార్థులకు పునరావాసం కల్పించేందుకుగాను దండకారణ్య ప్రాంతంలో పశ్చిమ బెంగాల్ ప్రాంతంలో భూములను సేదం యోగ్యం చేసేపని ప్రారంభించబడింది. స్థానికుల సహాయంతో ప్రారంభమైన యీ కార్యక్రమాన్ని యీ నెలలో కేంద్ర ట్రాక్టరు వ్యవస్థ నిర్వహిస్తున్నది.

మధ్యప్రదేశ్ రాష్ట్రంలో బస్తర్ జిల్లాలోని యీ పశ్చిమ బెంగాల్ గ్రామంలో వందమంది నిర్వాసుల కుటుంబాలకు వసతులు కల్పించబడతాయి. ఈ వసతి వాడ కొద్ది నెలలలోనే తయారవుతుంది. ఈ వసతి వాడలో ఒక పాఠశాల, ఒక ప్రసూతి కేంద్రం, ఒక కమ్యూనిటీ కేంద్రం, ఒక సహకార సంఘమూ ఉంటాయి. ఈ వసతి వాడ కనీసమైన యితర సౌకర్యాలుకూడా కల్పించబడతాయి.

ఈ వసతి వాడ నిర్మాణానికి కేంద్ర పునరావాస కల్పన మంత్రిత్వశాఖ మొత్తం ఆరున్నర లక్షల రూపాయల్ను మంజూరు చేసింది.

నారాయణగూడా లలిత కళా సమితి స్థాపన

14 వ తేదీన ముఖ్యమంత్రిచే ప్రారంభం

హైదరాబాదు, మార్చి 9

ముఖ్య మంత్రి శ్రీ నీలం సంజీవ రెడ్డి గారు మార్చి 14 వ తేదీ సాయంత్రం 6 గంటలకు నారాయణగూడాలోని వై. ఎమ్. సి. ఏ. హాలులో లలిత కళా సమితిని ప్రారంభిస్తారు. అమరపరిశ్రమల శాఖ మంత్రి శ్రీ భగవంతరావుగారు అధ్యక్షత వహిస్తారు. ఈ ఉత్సవ సందర్భాన శ్రీ భమిడిపాటి రామేశ్వరరావుగారు వ్రాసిన 'పెండ్లి చదువు' అనే నాటకం ఆడించడానికి సమితి కార్యదర్శి శ్రీ డి కృష్ణమూర్తిగారు యేర్పాట్లు చేశారు. అనంతపూర్ యాక్టరు శ్రీ రుద్రదాసు హనుమంతరావుగారు సీనయ్య పాత్ర ధరిస్తారు.

న్యూఢిల్లీలో సైనిక కాగడా ప్రదర్శనం

న్యూఢిల్లీ, మార్చి 9

1958 మార్చి 15, 16, 17 వ తేదీలలో న్యూఢిల్లీ లోని నేషనల్ స్టేడియంలో రాత్రి 7 గంటలనుంచి 9-30 వరకూ సైనిక కాగడా ప్రదర్శనం జరుగుతుంది. ఈసందర్భంలో మోటారు సైకిళ్ల ఊరేగింపు, సంగీత కార్యక్రమాలు, కాగడా ప్రదర్శనం జరుపుతారు.

వార్తలు
బుధవారం, మార్చి 12 1958

హైదరాబాద్

405.4 మీటర్లు (740 కిలోసై)

ఉ॥ 6-50 సుప్రభాత్; కార్యక్రమ వివరణ 7-00 తెలుగువార్తలు 7-15 జూలూరి అరుంధతి 7-45 కన్నడమున వార్తలు 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలోవార్తలు 8-30 కర్ణాటకసంగీతపాఠం 8-45 లలితగీత సంగీతం 9-00 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 ఘజల్, కవ్వాలి 12-50 మరాఠీలోవార్తలు 1-00 కన్నడమున కార్యక్రమము 1-30 లయ విన్యాసం 1-50 తెలుగున వార్తలు 2-00 ప్రసారసమాప్తి.

సా॥ 6-0-0 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయవార్తలు 6-15 గ్రామసీమ; విశేషాలేమిటి? యెంకిపాట, కాశ్మీర్‌లో చేతిపనులు (ప్రసంగము) మార్కెట్ సమీక్ష, ప్రశ్నోత్తరాలు ప్రకటనలు, ధరలు, వాతావరణము 7-00 తెలుగున వార్తలు 7-15 గ్రామసీమ; పురాణకాలక్షేపం. ఎ. మల్లికార్జునయ్య, 7-30 అమెరికాలో హిందూమిషనరీలు (ప్రసంగం) 7-40 విరామ సంగీతం 7-45 ఖేల్ కే మైదాన్ మేం సమీక్ష (ఉర్దూ) 7-55 విరామ సంగీతం 8-00 నాతీపూజ; నాటిక, వంగమాతృక:టాగూర్, అనువాదం: కృష్ణశాస్త్రి: జాతీయకార్యక్రమం 8-30 ప్రసంగం 8-50 లలితగాత్ర సంగీతం 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 టి. వి. సుబ్రహ్మణ్యశాస్త్రి; మారు పలుకున్నావేమి; శ్రీ రంజని (ఆది) త్యాగరాజ, ఎవరురాని నువినా-మోహన (త్రిపుట) త్యాగరాజ, వెంకటేశ-మధ్యమావతి (ఆది) త్యాగరాజ 10-0-0 బొంబాయినుండి రిలే 11-0-0 ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మిటర్లు (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం 6-35 ప్రసార విశేషాలు 6-40 భక్తిరంజని 7-00 తెలుగున వార్తలు 7-15 జూలూరి అరుంధతి 7-45 సంగీత శిక్షణ 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 1-00 శాస్త్రీయ సంగీత్ 1-30 సుగమ్ సంగీత్ 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగునవార్తలు 2-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగువార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 అమెరికాలో హిందూ మిషనరీలు (ప్రసంగము) 7-40 ఫిల్మ్‌గీతాలు 8-00 నాతీపూజ; నాటకజాతీయ కార్యక్రమం 8-50 శాస్త్రీయ సంగీత్ 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 జూలూరి అరుంధతి 9-00 కె. లక్ష్మీనారాయణశాస్త్రి: యొలిన్ 10-30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

వెండి, బంగారం ధరలు

బుడ్డ భూమయ్య నారాయణ వెండి, బంగారం నగల వర్తకులు ఫ్లాటింగ్ బజార్, హైదరాబాద్-2. ఫోన్ 5280

తేజాపు బంగారం	113-00
కిసాన్ మార్కు బిళ్ళలు	113 25
వెండి తులం 100 కి	104 50
వెండి తులం 1 కి	1-97
నవరసు	72-00

ఆరోగ్య పరిశీలనలు, శిక్షణ పథకాలు

క్రొత్త శిక్షణ కేంద్రాల స్థాపన

న్యూఢిల్లీ, మార్చి 9

సమాజ వికాస కార్యక్రమ ప్రాంతాలలో ఆరోగ్య పరిశీలనల పథకం కొరకు పంచవర్ష ప్రణాళికలో అమలు జరిగినదనీ, యీపథకం ద్వితీయ ప్రణాళికా కాలంలోకూడా నిర్వహించబడగలదనీ, ఆ ప్రాంతాలలో ప్రజారోగ్యం పెంపువలన కృషి సమీక్షకు ఆ పరిశీలనలు తోడ్పడగలవనీ కేంద్ర ఆహారమంత్రిత్వ శాఖ 1957-58 వ సంవత్సరపు వార్షిక నివేదికలో వెల్లడించబడింది.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు

ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో వివిధ రాష్ట్రాలలోని జాతీయ వికాస కేంద్రాలలో 2 వేల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను నెలకొల్పడానికి 19 కోట్ల రూపాయలు కేటాయించబడినవనీ, ఇందులో 184 కేంద్రాలను 1956-57 లో రాష్ట్ర ప్రభుత్వాలు నెలకొల్పినవనీ యీ నివేదికలో పేర్కొనబడింది.

ఎనిమిది వందల సమాజ వికాస కేంద్రాలలో ఆరోగ్య పరిశీలనలకు ప్రపంచ శిశు సంక్షేమ నిధివారు 36,54,000 డాలర్లను కేటాయించారు

1956-57, 1957-58 వసంవత్సరాలలో ప్రస్తుతం గల తొమ్మిది ఆరోగ్యపాఠశాలలు అభివృద్ధి చేయబడినవనీ, అలహాబాదు, బెరెల్లీ, రాంచీ, రాజకోట, తిరువేంద్రం, ఇండోర్‌లలో క్రొత్త పాఠశాలలు నెలకొల్పబడినవనీ, 1957 సెప్టెంబరు ఆఖరువరకూ ఆరోగ్య కార్యకర్తల కోర్సుకు 507 మంది మంత్రసానులు-ఆరోగ్య కార్యకర్తల కోర్సులకు 778 మంది అభ్యర్థులు చేర్చుకోబడ్డారని ఆ నివేదిక తెలుపుతున్నది

గ్రామాలలోని మంత్రసానులకు ఆధునిక పద్ధతులలో శిక్షణ యివ్వడానికి 6 నెలల శిక్షణ కార్యక్రమాలు ఆంధ్ర, బీహారు, మద్రాసు, మధ్యప్రదేశ్, మైసూరు, ఒరిస్సా, రాజస్థాన్, మణిపూర్‌లలో నిర్వహింపబడుతున్నవనికూడా ఆ నివేదికలో వెల్లడించబడింది.

రాబడిపన్నునుండి మినహాయింపులు

చట్టం సవరణ మూలంగా కలిగే సౌకర్యాలు

న్యూఢిల్లీ, మార్చి 9

రాబడిపన్ను చట్టానికి చేసిన కొన్ని సవరణల మూలంగా కొన్ని రకాల ఆదాయాలు రాబడిపన్నునుండి మినహాయించ బడుతున్నవి. ఈ సవరణలు 1958 సంవత్సరపు ఆర్థిక బిల్లులో చేర్చబడినవి.

నెలవు మీద తమ స్వగ్రామాలకు లేక పట్టణాలకు వెళ్ళే ఉద్యోగులకు కల్పించబడిన ప్రయాణ సౌకర్యాల విలువపై రాబడి పన్ను ఉండదు. ఇంతవరకు ఈ సౌకర్యం భారతీయుడైన ఒకానొక యజమాని విదేశీయుడైన ఉద్యోగికి కల్పించే ప్రయాణ సౌకర్యాల విలువకు మాత్రం వర్తిస్తూ ఉండేది. అనగా విదేశీయోద్యోగి స్వదేశం వెళ్ళడానికి కన్సెషన్ టిక్కెట్లు, లేక ఉచిత టిక్కెట్లు ఇచ్చినట్లయితే దాని విలువపై రాబడిపన్ను వసూలు చేసేవారు కాదు. ఇప్పుడు ఈ సౌకర్యం తమ స్వగ్రామాలకూ, పట్టణాలకు వెళ్ళే ఉద్యోగులకు కల్పించబడుతున్నది. రిజిస్టర్డు ప్రేడ్ యూనియన్లు పెట్టుబడి పెట్టే తమ మిగులు ధనంపై వచ్చే ఆదాయంగూడా రాబడి పన్ను నుండి మినహాయించబడుతుంది.

భారత భూభాగంలో నివసించే అస్సాం గిరిజనులకుగూడా ఈసౌకర్యం వర్తింపజేయబడుతున్నది. అస్సాం గిరిజనులు తమకొండ ప్రాంతాలలో నివసించేటట్లయితే రాబడిపన్ను చెల్లించనక్కరలేదు. ఈ గిరిజనులలో కొందరు యూనియన్ భూభాగమైన మణిపూర్‌కు వలస వచ్చారు. వారి ఆదాయాలుగూడా పన్నునుండి మినహాయించబడుతవి.

స్థానికాధికారులు తమ ఉద్యోగులకు ఇచ్చే గ్రాట్యుయిటీలు రాబడిపన్నునుండి మినహాయించబడతవి. పింఛను స్కీముల క్రింద కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు రిటైరయ్యే తమ ఉద్యోగులకు చెల్లించే ద్రవ్యం ఇదివరకే రాబడి పన్ను నుండి మినహాయించబడింది. కొన్ని మునిసిపల్ కార్పొరేషన్లు గూడా ఇట్టి పథకాలను అవలంబించాయి. తమ ఉద్యోగులకు-మరణం-రిటైర్‌మెంట్ గ్రాట్యుయిటీ పథకాలను అవలంబించిన స్థానిక సంస్థలకు, మునిసిపల్ కార్పొరేషన్లకు ఈ సౌకర్యాన్ని వర్తింప జేయాలని తలుస్తున్నారు.

భారత దేశంలో క్షోకుధరల సూచి

ఫిబ్రవరి 22 వ తేదీతో అంతమైన వారంలోని వివరాలు

న్యూఢిల్లీ, మార్చి 8

1958 ఫిబ్రవరి 22 తో అంతమైన వారంలో భారతదేశంలోని వస్తువుల క్షోకుధరలసూచి (1958 మార్చిలో 100 అనుకొని) 104 9 వున్నది. అంతకు క్రితంవారంలో యీసూచి 104 8 వున్నది. అంతకుముందు నెలలో 22వ తేదితో అంతమైనవారంలోని సూచికంటె యిది నూటికి 1.1 వంతులు తక్కువ 1958 ఫిబ్రవరినెల సగటుసూచి 104.8, 1958 జనవరినెల సగటుసూచి 106. 1957 ఫిబ్రవరినెల సగటుసూచి 106 9 పై వివరాలు భారతప్రభుత్వ ఆర్థికసలహాదారు కార్యాలయం జారీచేసిన పత్రికా ప్రకటనలో పేర్కొనబడ్డాయి

కలకత్తాలో పాలధర నూటికి 21 వంతులు, నారింజలు నూటికి 20 వంతులు, లవంగాలు నూటికి 9వంతులు బంగాళాదుంపలు, జొన్నలు, వేరుశనగనూనె ధరలు నూటికి రెండేసి వంతులు పెరిగినందున అహార వస్తువుల సూచి నూటికి 0.4 వంతులు పెరిగింది

పొగాకుధరలసూచి నిలకడగావుంది ఇంధనం, విద్యుచ్ఛక్తి, కందెనతైలాల సూచి గతవారంలోవలెనే 114 6 వున్నది. పారిశ్రామిక ముడివస్తువుల సూచి నూటికి 0 1 వంతులుతగ్గింది పూర్తి ఉత్పత్తులసూచి నూటికి 0 2 వంతులు తగ్గింది.

బృహత్తరమైన సొరంగం

టోక్యో, మార్చి 9

పశ్చిమ జపాన్‌లోని హూస్టూ, క్యూషు దీవుల మధ్య బస్సు, వాహనాలు, మనుష్యులునడవటానికిగాను సముద్రం గుండా నిర్మించబడిన బృహత్తరమైన సొరంగానికి నేడు ప్రారంభోత్సవం జరిగినది. ప్రపంచంలోని ఇటువంటి పొడవైన సొరంగాలలో ఇది రెండవది. జపాన్ ఉపప్రధానితో సహా మొత్తం 2500 మంది ఈ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.

ఈ సొరంగాన్ని నిర్మించటానికి 21 సంవత్సరాలు పట్టింది. ఖర్చు 80 మిలియన్ల డాలర్లు. నిర్మాణంలో 50 మంది కార్మికులు చనిపోయారు

శిఖరాగ్ర సమావేశం

రష్యా క్రొత్త సూచన

న్యూఢిల్లీ, మార్చి 8

భారతదేశంతో సహా 11 దేశాల విదేశాంగ మంత్రులు సమావేశమయి, శిఖరాగ్ర సమావేశానికి చర్చనీయాంశాలను తయారు చేయాలని నేడు రష్యా సూచించింది.

గత ఫిబ్రవరి 23వ తేదీన రష్యా విదేశాంగ మంత్రి మాస్కోలో అమెరికా రాయబ

ఆంధ్రా మునిసిపల్ అధ్యక్షుల ఛేంబర్ నూతన కార్యవర్గం

హైదరాబాద్, మార్చి 10

శాసన సభ్యులు శ్రీ ఎం. సి. సుబ్బారెడ్డిగారు ఆంధ్రా మునిసిపల్ అధ్యక్షుల ఛేంబర్ అధ్యక్షులుగా తిరిగి ఎన్నుకోబడినారు.

గత రెండు రోజులుగా ఇక్కడ సమావేశాలు జరుపుతున్న ఛేంబర్ సర్వసభ్య సమావేశం ఈరోజున నూతన సంవత్సరానికి కార్యవర్గాన్ని ఎన్నుకొన్నది. గుంటూరు మునిసిపల్ అధ్యక్షుడు శ్రీ వస్. వి.ఎల్ నరసింహారావు కొత్త ఉపాధ్యక్షుడుగా ఎన్నికైనారు. శ్రీ కె. నరసింహారావుగారు కార్యదర్శి, పెద్దాపురం మునిసిపల్ అధ్యక్షులు; శ్రీ ఎం. రామారావు కోశాధికారి.

ఆస్ట్రియా ప్రభుత్వ స్కాలరు షిప్పులు

న్యూఢిల్లీ, మార్చి 9

ఇంజనీరింగు విషయాలలోగాని, వైద్య విషయాలలోగాని ఆస్ట్రియాలో 1958-59 వ సంవత్సరంలో పోస్టు గ్రాడ్యుయేటు కోర్సులకు లేక పరిశోధనలకు భారత జాతీయులకు ఆస్ట్రియా ప్రభుత్వం రెండు స్కాలరు షిప్పులు యివ్వనున్నదని భారత విద్యామంత్రిత్వశాఖ నేడొక పత్రికా ప్రకటన చేసింది.

ఆ ప్రకటనలో యింకా యిలావుంది. "ఈ స్కాలరుషిప్పులు కనీసం 9 నెలలపాటు వుంటాయి. ఒక్కొక్క స్కాలరు షిప్పు విలువ నెలకు సుమారు 360 రూపాయలు. అభ్యర్థులు ఇంజనీరింగు, వైద్యశాస్త్రాలలో మంచి డిగ్రీ కలిగి వుండి (మొదటి తరగతి వాంఛనీయం) డిగ్రీ పుచ్చుకొన్న తర్వాత 2 సంవత్సరాలు బోధన లేక పరిశోధనలలో అనుభవం కలిగివుండి, జర్మనుభాషలో వ్యవహారజ్ఞానం వుండి, 35 సంవత్సరాలలోపు వయస్సు కలిగి వుండాలి. దరఖాస్తులు పంపడానికి ఆఖరు తేది 1958 ఏప్రిల్ 10

నిర్ణీత దరఖాస్తు ఫారాలకు, యితర వివరాలకు భారత విద్యా, వైజ్ఞానిక పరిశోధనల మంత్రిత్వశాఖ, స్కాలరు షిప్పుల విభాగం (యస్. 19) న్యూఢిల్లీకి వ్రాయాలి.

ప్రభుత్వోద్యోగుల విచారణ ట్రిబ్యునల్

హైదరాబాదు, మార్చి 10

1950 సం.పు హైదరాబాదు పబ్లిక్ సర్వెంట్స్-విచారణ ట్రిబ్యునల్-నిబంధనలలో దిగువ సవరణలు చేయబడినవి. ఈ సవరణలు 15-1-1957 నుండి అమలులోనికి వచ్చినట్లు పరిగణింపబడగలదు.

ఆ నిబంధనలో

1. 8వ నిబంధనకు బదులుగా, దిగువ నిబంధన చేర్చాలి.

2. నాన్ గెజిటెడ్ ఉద్యోగులకు సంబంధించిన కేసులను ప్రభుత్వం చట్టంలోని 4వ సెక్షనుక్రింద విచారణ ట్రిబ్యునల్‌కు నివేదించవలసిన అవసరం లేదు.

3. 8వ నిబంధనలో 1వ ఉపనిబంధనలో దిగున మాటలు తీసివేయాలి.

ఏ పరిస్థితిలోనైనా, ఆ సెసరు యొక్క హోదా ఒక గెజిటెడ్ అధికారి లేదా ఆ శాఖకు చెందిన జిల్లా అధికారి హోదాకంటే తగ్గివుండరాదు.

ఆర్థికమంత్రి పర్యటన

హైదరాబాద్, మార్చి 10

ఆర్థిక శాఖామాత్యులు డా. బి. గోపాలరెడ్డిగారు 9-3-58 ఉదయాన నెల్లూరునుండి ఆత్మకూరుమీదుగా గండ్లపాడు ప్రాజెక్టుకు ప్రయాణమైవెళ్ళి సాయంత్రానికి తిరిగి నెల్లూరుచేరారు. అదేరాత్రి కలకత్తా మెయిలులో వాల్తేరుకు బయలుదేరుతారు. శ్రీకాకుళం సందర్శించి, 13-3-58 ఉ. 6-25 గంటలకు వారు తిరిగి హైదరాబాదు చేరుతారు.

15వ తేదీ ఉదయాన కారులో బెజవాడకు బయలుదేరి వెళతారు. పనులుముగించుకుని పెదపాడు సందర్శిస్తారు. భీమవరంకూడా వెళతారు. 17వ తేదీ సాయంత్రానికి హైదరాబాద్ చేరతారు.

భారతీయ చారిత్రక పత్రాల కమిషన్

న్యూఢిల్లీ, మార్చి 8

భారతీయ చారిత్రక పత్రాల కమిషను 8వ వార్షిక సమావేశం 1958 మార్చి 23, 24 వ తేదీలలో ఒరిస్సా ప్రభుత్వ ఆధ్వర్యం క్రింద భువనేశ్వర్‌లో జరుగుతుంది.

వినియోగదార్ల సహకార సంఘాలు

ఆహార ధరలను అదుపులో పెట్టటానికి శ్రీ తిమ్మారెడ్డి సూచన

హైదరాబాద్, మార్చి 10

బియ్యం, తదితర కాయధాన్యాలను సరసమైన ధరలకు పొందగలగటానికిగాను చిన్న పట్టణాలు, పెద్దపట్టణాలలోని వినియోగదార్లంతా కలిసి సహకార సంఘాలను నెలకొల్పుకోవాలనీ, పెరిగిపోతున్న ధరలను అదుపులోకి తీసుకొని రావటానికి అది పరిష్కారం కాగలదనీ రాష్ట్ర వ్యవసాయమంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డిగారు నిన్నటి దినం ఇక్కడ పత్రికా విలేఖరుల గోష్ఠిలో అన్నారు.

ట్రేడ్ యూనియన్ లు వంటి తదితర సంఘాల వారంతా కలిసి అటువంటి సహకార సంఘాలను ఏర్పాటు చేసుకొని ఉత్పత్తి దార్ల నుంచి నేరుగా సరుకును కొనాలని ఆయన అన్నారు. మధ్య దళారుల దోపిడిని అరికట్టటానికి అది ఎంతైనా ఉపకరించ గలదని ఆయన అన్నారు.

ఉత్పత్తిదారుడికి చెల్లించే ధరకి, వినియోగదారుడికి అమ్మేధరకీ బోలెడంత వ్యత్యాసం ఉన్నదన్న విషయాన్ని శ్రీ తిమ్మారెడ్డిగారు అంగీకరించారు. హైదరాబాద్‌లో ఆహార ధాన్యాల అయువు పట్టు టోకు వర్తకుని గుప్పెట్లో ఉండి, చిల్లర వ్యాపారస్తుడికి వాటిని అందజేసే లోపున బస్తా ఒకటికి అతగాడు 5 రూపాయల నుంచి 7 రూపాయల వరకు లాభం చేసుకొంటున్నాడని శ్రీతిమ్మారెడ్డిగారు అన్నారు. ధరలు పెరిగిపోవటానికి అసలు కారణం ఇదే అని ఆయన వివరించారు. పైనపేర్కొన్న సహకార సంఘాలను నెలకొల్పే విషయంలో ప్రజలే ముందంజ వేయాలనీ, ప్రభుత్వం ఐతే తనవంతుకు అవసరమైన ధనసహాయం చేస్తుందనీ ఆయన అన్నారు.

ఈ సందర్భంలో ఆయన మద్రాస్‌లోని ట్రిప్లికేన్ సహకార సంఘం విషయాన్ని ఉదాహరించి అది ఎంత సమర్థవంతంగా పనిచేస్తున్నదంటే నెల్లూరు జిల్లాలోని ఉత్పత్తి దార్ల నుంచి నేరుగా అది 60 వేల బస్తాల ధాన్యం కొనగలిగిందని శ్రీ తిమ్మారెడ్డిగారు అన్నారు. ఆహార ధరలు పెరిగిపోవటాన్ని గూర్చి ఇటీవల ట్రేడ్ యూనియన్ లు, తదితరసంఘాల తరపున అనేకమంది తమవద్దకు రాయబారాలు రాగా పై సహకార సంఘాలనుగూర్చి వారికి సూచనచేయగా ఏ ఒక్కరుగాని ముందుకురాలేదని శ్రీ తిమ్మారెడ్డిగారుఅన్నారు. ధరలు పెరిగిపోయినాయని బాధ పడడాన్నిగూర్చి ఆలోచించటానికి బదులు నగరంలోని ట్రేడ్ యూనియన్ లవారు ఆ హోల్ సహకారసంఘాలను నెలకొల్పుకోవటానికి ఇప్పటికైనా పూనుకోవటం మంచిదని శ్రీ తిమ్మారెడ్డిగారు అన్నారు.

వ్యవసాయ అటవీ శాఖల పద్దులకు అసెంబ్లీ ఆమోదం

(1వ పేజీ తరువాయి)

నీటి వనరులు, గ్రామీణ విద్యుదీకరణ పథకాలను అమలు పరచేటప్పుడు ప్రజలకు లాభం కల్గుతున్నదా లేదా అనే విషయాన్ని తప్పదానివల్ల లాభంవస్తున్నదాలేదాఅనే విషయాన్ని ప్రభుత్వం ఆలోచించదని ఆయన హామీ ఇచ్చారు. కాని ఆర్థిక ఇబ్బందులవల్ల ప్రభుత్వం ఇప్పుడేమీ చేయలేక పోతున్నదన్నారు.

పోలీసు శాఖపై ప్రభుత్వం చాలా ధనం వ్యయపరుస్తున్నదన్న విమర్శకు సమాధానమిస్తూ ప్రస్తుత పరిస్థితి దృష్ట్యాను, రాష్ట్రంలో శాంతి భద్రతలను కాపాడవలసిన అవసరం వల్లను పోలీసు శాఖపై అమాత్రం ఖర్చుచేయటం సమంజసమేనని ఆయన అన్నారు.

ఆరంభంలో ఈడిమాండ్లపై చర్చసందర్భంలో శ్రీ రంగనాథ ముదలియార్ (నేషనలిస్టు) అటవీచట్టాలను ప్రభుత్వం మరింత కట్టుదిట్టం చేసి అక్రమంగా వచ్చినా చెట్లను కొట్టివేసినట్లయితే వారికి పెద్దశిక్షలు విధించే ఏర్పాట్లు చేయాలన్నారు. వనమహోత్సవాలపై ప్రతి సంవత్సరం వివిధశాఖలద్వారా జరుగుతున్న ఖర్చు ఏమాత్రం లాభకరంగా లేదనీ, అడబ్బునంతా ఆటవికశాఖకు కేటాయించి, ఆ శాఖద్వారానే ఏటా కొత్త చెట్లను నాటించే ఏర్పాటు చేయాలన్నారు. అవసరమైతే ఉద్యోగులకు బహుమతులుకూడా ఇవ్వాలన్నారు. రాష్ట్రంలో ఒక అటవీశాఖ కళాశాల స్థాపించాలని అన్నారు.

దొడ్డ నరసయ్య (పి.డి.ఎఫ్) ఆహార ధరలు తక్కువ ఉన్నందువల్ల కాక ప్రభుత్వం మితిమీరి పన్నులు విధిస్తున్నందువల్ల, రైతు దెబ్బతింటున్నాడని అన్నాడు.

శ్రీ ఎం రంగయ్య (కాం.) ప్రభుత్వం తీసుకురానున్న భూ సంస్కరణలు ఆచరణ యోగ్యంగా ఉండాలని అన్నారు.

శ్రీ ఓబులరెడ్డి (కాంగ్రెస్) వాణిజ్య పంటల ధరలను తగ్గకుండా కట్టుదిట్టాలు చేయాలన్నారు.

చర్చను సమీక్షిస్తూ శ్రీ పి. సత్యనారాయణరాజు (కమ్యూనిస్టు) ప్రభుత్వ ధరల విధానాన్ని విమర్శించారు. ధరలు పెరిగినంత మాత్రాన ఉత్పత్తి పెరగటం కాని, దేశ ఆర్థిక వ్యవస్థ బాగుపడటం కాని జరుగదన్నారు.

భూసంస్కరణలు

(1 వ పేజీ తరువాయి)

చట్టాలను సమన్వయం చేయడానికి ప్రత్యేక సిబ్బంది కూడా ఏర్పాటు చేయబడినది.

ఈసమన్వయ కార్యక్రమం చురుకుగా సాగుతున్నది. ఇంతవరకు ఐదు చట్టాలను శాసన సభ ఆమోదించటం కూడా జరిగినది. మిగతా చట్టాల సమన్వయం అంచెల వారీగా పూర్తి చేయబడుతుంది.

బంజరు భూముల కేటాయింపు

బంజరు భూములను కేటాయించడానికి ప్రభుత్వం నిబంధనలు సిద్ధం చేసినదని మంత్రిగారు సభకు తెలిపారు. ఇందుకు సంబంధించి కేరళ ప్రభుత్వం సిద్ధం చేసిన నిబంధనలు కూడా పరిశీలించబడుతున్నాయని. ఈ నిబంధనలకు తుది స్వరూప మిచ్చే ముందు శాసన సభలో వివిధ పక్షాల నాయకుల అభిప్రాయాలు తెలుసుకోవటం జరుగుతుందని ఆయన అన్నారు

రాష్ట్రంలో సర్వే, సెటిల్మెంట్ పని వచ్చే సంవత్సరంలో పూర్తి కాగలదని ఆయన ఆశాభావాన్ని ప్రకటించారు. పరిపాలనా వ్యవహారాలలో ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల గ్రామాధికారులు అనుసరిస్తున్న పద్ధతులను కూడా త్వరలోనే సమన్వయ పరచటం జరుగుతుందని ఆయన అన్నారు.

ప్రభుత్వం స్వాధీన పరచుకొన్న జాగీర్లకు, ఎస్టేట్లకు చెల్లించే నష్టపరిహారం ఇక ముందు సెక్యూరిటీలు, బాండులరూపంలో చెల్లించాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్టు ఆయన తెలిపారు. ఆంధ్రప్రాంతంలో జమీందార్లకు నష్టపరిహారం క్రింద ఇంతవరకు 4.44 కోట్ల రూపాయలు చెల్లించబడినవని మంత్రిగారు తెలిపారు కొందరు జమీందారులకు ఎంత పరిహారం ఇవ్వాలో ఇంకా నిర్ణయింపబడలేదు. ఈలోగా వారికి తాత్కాలిక పరిహారంగా కొంత డబ్బు చెల్లించబడింది. ఈ విధంగా చెల్లించిన డబ్బు 1.44 కోట్లు కలది. తెలంగాణా ప్రాంతంలో 5 కోట్లరూపాయలు పరిహారం క్రింద చెల్లించబడినవి. మరి 5 కోట్లు చెల్లించవలసిఉన్నది.

వ్యవసాయ కౌలుదారీ చట్టం

ప్రస్తుతం తెలంగాణా ప్రాంతంలో ఉన్న హైదరాబాద్ వ్యవసాయ భూములు కౌలుదారీ చట్టాన్ని అమలు పరచటంలో ఎదుర్కొనవలసి వస్తున్న ఇబ్బందులను దూరం చేయడానిగాను ఈ చట్టాన్ని సవరించవలెనా అని తాము ఆలోచిస్తున్నట్టు శ్రీ కళా తెలిపారు. ఈ విషయంపై త్వరలోనే శాసన సభలోని వివిధ పక్షాల నాయకులతో తాము సంప్రదింపులు జరుపాలని ఆయన సంకల్పించారట.

అనేక కోతతీర్మానాలు

మంత్రిగారు ప్రవేశ పెట్టిన అభ్యర్థనలకు ప్రతిపక్ష సభ్యులు అనేక కోత తీర్మానాలు ప్రవేశ పెట్టారు. అభ్యర్థనల పై చర్చను ప్రారంభించిన శ్రీ బి. శ్రీరామమూర్తి (సోషలిస్టు) లాభ సాటిగా లేని వ్యవసాయంపై పన్ను అసలు విధించ గూడదన్నారు. భూవసతికి గరిష్ఠ పరిమితిని నిర్ణయించి, కుటుంబ, ఆర్థిక కమతాలను నిర్ణయించి భూమిశిస్తు రేట్లను బాగాతగ్గించివేయాలనిఆయనకోరారు.

భూమిశిస్తును, వసూళ్ళ బాధ్యతను పబ్లిక్ వర్క్స్ శాఖకు, స్థానిక సంస్థలకు అప్పగించి రెవెన్యూ శాఖనురద్దు చేయాలని ఆయన కోరారు. ఈ పనిలో సాధారణ పరిపాలనా శాఖ కూడా కొంత తోడ్పడవచ్చునని ఆయన అన్నారు.

భూసంస్కరణలు అమలు పరచటంలో ప్రభుత్వం ఆలస్యం చేయరాదని ఆయన అన్నారు. భూవసతి లెక్కల వివరాలను తెలియ జేయాలని కోరుతూ ఆర్డినెన్స్ జారీచేసిన నాటినుండి భూస్వాములు తమ భూములను కుటుంబంలోని ఇతర సభ్యులకు పంచి ఇవ్వటం ప్రారంభించారని కూడా ఆయన అన్నారు.

శ్రీ పి వి. రాజేశ్వర్ రావు (కాంగ్రెస్) గ్రామ పరిపాలన సమర్థవంతంగా సాగటానికిగాను తెలంగాణా గ్రామోద్యోగుల జీతాలు హెచ్చించాలని కోరారు. జిల్లాలను పునర్ నిర్మించాలని ఆయన కోరారు. ప్రస్తుతమున్న జిల్లాలలో జనాభా విషయంలో నైతే నేమి, వైశాల్యం విషయంలో నైతే నేమి చాలా వ్యత్యాసాలు ఉన్నాయని ఆయన అన్నారు.

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ (కాంగ్రెస్) భూసంస్కరణలు త్వరగా అమలు పరచాలన్నారు. గ్రామీణ ప్రజలు పెద్దపెద్ద భూస్వాముల దయాదాక్షిణ్యాలపై ఆధారపడి ఉన్నంత కాలం ప్రజాస్వామ్యం సమర్థవంతంగా పని చేయటం సాధ్యం కాదని ఆమె అన్నారు. చిన్న తరహా నీటి వనరులకు పాతచెరువుల మరమ్మతులు ప్రాధాన్యత ఇవ్వాలని ఆమె కోరారు.

పేదభూములను ప్రభుత్వం నిరోధించలేకపోతున్నదని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ వి.వి. సుబ్బారావు విమర్శించారు.

శ్రీ నాగినేని వెంకయ్య (నేషనలిస్టు) భూసంస్కరణలు అమలుపరిచే సమయంలో రెండు ముఖ్యవిషయాలను దృష్టిలో ఉంచుకోవాలని అన్నారు ఒకటి సాంఘిక న్యాయం, రెండవది ఉత్పత్తి పెంపుదల. చిన్నతరహా నీటి వనరులను రెవెన్యూ శాఖ క్రింద ఉంచడానికి బదులు అయితే పబ్లిక్ వర్క్స్ శాఖలో లేకపోతే వ్యవసాయశాఖకు అప్పగించాలని ఆయన అన్నారు.

శ్రీ వెంకయ్యగారు తమ ప్రసంగాన్ని పూర్తిచేయకముందే నేటి సమావేశం ముగిసినది.

భారతరాజ్యాంగం హిందీ అనువాద ప్రతి

నెహ్రూకు అర్థం కాదట

కలకత్తా, మార్చి 8

"హిందీలో మంచి ప్రవేశం కలిగిఉన్న ప్రధాని శ్రీ నెహ్రూ హిందీలోకి అనువదించబడిన భారత రాజ్యాంగాన్ని అర్థం చేసుకోలేరు."

అఖిలభారత భాషా సమ్మేళనంలో పార్లమెంటు సభ్యుడు ఫ్రాంక్ ఆంథోనీ నేడు ఈ విషయాన్ని వెల్లడించాడు.

ఆంగ్లేతరులు, హిందీ మాట్లాడే ప్రజలనబడేవారిలో నూటికి ఒక వంతు మందికైనా ఆల్ ఇండియా రేడియో వారు అందజేసే హిందీగాని, లోక్‌సభ ప్రచురించే హిందీకర పత్రాలుగాని ఒక్క ముక్క కూడా అర్థం కాదని ఆయన అన్నాడు.

భారత రాజ్యాంగం హిందీ అనువాద ప్రతిని ఒక దానిని శ్రీ ఆంథోనీ ఇటీవల ప్రధాని నెహ్రూవద్దకు తీసుకొనివెళ్ళగా "ప్రతిపది పేజీలలోను అక్కడక్కడ ఒకటో రెండోమాటలు మాత్రం అర్థమౌతున్నాయని" ఆయన అన్నాడట.

ఆంథోనీ అభిప్రాయంలో ఇదొక 'కొ రకం హిందీ'.

విదేశ మారక ద్రవ్య వినియోగం

ఉత్పత్తి పెరిగే అవకాశం ఉంటే నిబంధనలు సడలించటానికి ప్రభుత్వ సుముఖత

న్యూఢిల్లీ, మార్చి 10

విదేశీయ మారక ద్రవ్య వినియోగానికి సంబంధించిన నియమ నిషేధాలను సడలించడం వల్ల ఉత్పత్తి హెచ్చేటట్లయితే వాటిని సడలించే అవకాశాన్ని తాను జాగ్రత్తగా పరిశీలిస్తానని ప్రధాని శ్రీ నెహ్రూ ఈ రోజున ఇక్కడ ప్రముఖ పత్రికలకు, పారిశ్రామికులకూ హామీ యిచ్చారు.

భారత వాణ్యం, పారిశ్రామిక మహా మండలి వార్షిక సమావేశంలో శ్రీ నెహ్రూ ప్రసంగిస్తూ విదేశీయ మారక ద్రవ్య పరిస్థితి ఇదివరకు కంటె ఇప్పుడు చాలా మెరుగ్గా ఉన్నదని అన్నారు. ఐనప్పటికీ గతానుభవ దృష్ట్యా ఇకముందెన్నడూ విదేశీయ మారక ద్రవ్యానికి సంబంధించిన విషయాలలో ప్రభుత్వం వారు ఏమీచేయకుండా స్తబ్దుగా ఉండే విధానాన్ని అవలంబించదలచ లేదని అన్నారు

గతసంవత్సరపు పన్నుల విధానాన్నే ఈ సంవత్సరం గూడా అవలంబించే దృక్పథాన్ని ప్రధాని సమర్థిస్తూ "ఈ విధానాన్ని నేను విడనాడి పట్టయితే భారతదేశ ఆర్థిక స్వాతంత్ర్యానికీ, అభివృద్ధికీ సాగిస్తున్న కృషిని విడనాడినవాడి నౌతాను. ఐనప్పటికీ ఈ విధానాన్ని అక్కడక్కడ సంస్కరించడాన్ని గురించి, అభివృద్ధి చేయడాన్ని గురించి జాగ్రత్తగా ఆలోచించాల్సి ఉంటుంది" అని ఆయన అన్నారు.

మహా మండలి అధ్యక్షుడు శ్రీ బాబూ భాయ్ షినాయ్ తన అధ్యక్షోపన్యాసంలో ఏకశిలా రూపంలో ఉన్న జీవిత భీమా కార్పొరేషన్ను అరడజను కార్పొరేషన్లుగా విభజించాలనీ, వాటిలో కొన్ని ప్రయివేటు మేనేజిమెంటు కింద ఉండాలనీ అన్నారు.

శ్రీ నెహ్రూ సమాధానమిస్తూ జీవిత భీమాను జాతీయం చేసే విధానాన్ని తోసి రాజు చేసే అవకాశం ఎంతమాత్రమూ లేదని స్పష్టం చేశారు ఐనప్పటికీ పూర్తిగా విచారణ చేసిన తరువాత ఏకశిలా రూపమైన ఈ కార్పొరేషన్ వ్యవస్థను ఇప్పుడున్నట్లే ఉంచవలెనా లేక దాని వ్యవస్థలో మార్పు చేయవలెనా? అనే విషయాన్ని పరిశీలించే అవకాశం లేకపోలేదని అన్నారు.

ప్రయివేటు రంగమూ, ప్రభుత్వ రంగమూ రెండూ దేశ క్షేమానికి గాను సహకరించాలనీ, దేశాభివృద్ధిలో ప్రయివేటు రంగం నిర్వర్తించవలసిన పాత్ర ముఖ్యమైనదనీ శ్రీ నెహ్రూ అన్నారు. ప్రయివేటు రంగ విషయమై చెప్పి ప్రతిదానితోను ఏకీభవించకపోవచ్చునని ఆయన చెప్పుతూ దేశంలోని అన్ని ముఖ్య వర్గాలూ ఒకే చోటులో ప్రయాణం చేయవలసిఉన్నదనీ, కలిసి ముణగడమో కలిసి ఈదడమో జరగవలసి ఉన్నదనీ అన్నారు అందరు కలిసి మునిగిపోవడం దురూహ్యమవడంవల్లఅందరూ కలిసి అవతలి ఒడ్డుకు చేరవలసి ఉన్నదని అన్నారు.

ఆర్థిక పరిస్థితిలో ఆశాజనకమగు లక్షణాలకు ఆయన ప్రాముఖ్యం ఇచ్చారు. ఐనప్పటికీ ఆత్మ సంతృప్తి ఎంతమాత్రమూ పనికిరాదని హెచ్చరించారు.

అంతర్జాతీయ పరిస్థితి విషయమై శ్రీ నెహ్రూ ప్రస్తావిస్తూ ఈ భూమండలంలో ఉన్న ప్రాంతాలలో శాంతి మండలాలు, సైనిక కూటములతో సంబంధం లేని మండలాలు హెచ్చడం వాంఛనీయమని అన్నారు.

శ్రీ నెహ్రూ మొదట హిందీలోను, తర్వాత ఇంగ్లీషులోనూ మాట్లాడారు. ఈ సభ విశాలమైన విజ్ఞాన భవనంలో జరిగింది. మంత్రులు, విదేశ రాయబారులు, ప్లానింగ్ కమిషన్ సభ్యులు, పార్లమెంటు సభ్యులు సభకు హాజరైనారు. ఒక మైలు దూరంలో ఉన్న మహామండలి కొత్త భవనాన్ని ప్రారంభించిన మీదట శ్రీ నెహ్రూ విజ్ఞాన భవనానికి వచ్చారు.

మహామండలి అధ్యక్షుడు శ్రీ షినాయ్ మొదట ప్రసంగిస్తూ ప్రభుత్వంవారి పన్నుల పథకాన్ని విమర్శించారు. మన ఆర్థిక విధానాలలో సర్దుబాటులు జరగాలని కోరారు. ప్రభుత్వం ఖర్చు విషయమై అతి జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ప్రభుత్వంలోని శాఖల నూతన ధోరణిని ఆయన ప్రశంసించారు. అనగా పరిశ్రమలను భారీ ఎత్తున జాతీయం చేసే విధానాన్ని విడనాడే ధోరణిని మనం గూడా అవలంబించవచ్చునని ఆయన అన్నారు.

తమకు ఉచితమని తోచిన సలహాను ప్రభుత్వానికి యిచ్చే హక్కు మహా మండలికి ఉన్నదని శ్రీ నెహ్రూ అన్నారు. ఆ సలహాతో ప్రభుత్వం ఏకీభవించడమూ, ఏకీభవించకపోవడమూ మరొక విషయం అన్నారు. "మీరు దేశంలోని ఒక ముఖ్య వర్గంవారి అభిప్రాయాన్ని ప్రతిబింబిస్తున్నారు. ఆ వర్గం వారి అభిప్రాయాన్ని ప్రభుత్వమైనా అతి శ్రద్ధతో విచారించడం అవసరం మాత్రమేగాక వాంఛనీయంగూడాను" అని శ్రీ నెహ్రూ అన్నారు.

ప్రధాని హామీ

(1 వ పేజీ తరువాయి)

వంకలు ప్రయివేటు కార్పొరేషన్లలో పెట్టుబడిపెట్టాలని నిర్వచించబడింది. పెట్టుబడి అంతకుమించింది.

తమ వద్ద ఉన్న ద్రవ్యంలో చాలా ద్రవ్యాన్ని జీవిత భీమా కార్పొరేషను ఇలా పెట్టుబడి పెట్టినప్పుడు దాని ప్రభావం మార్కెటుపైనా, ద్రవ్యం పెట్టుబడిన సంస్థలపైనా కనపడవచ్చు, కనపడక పోవచ్చు. ఇంత పెద్ద మొత్తాలను పెట్టుబడి పెట్టడం వల్ల కలిగే ఫలితాలను విచారించకుండా జీవితభీమా కార్పొరేషను గుడ్డిగా అలా చేయవచ్చునా? జీవిత భీమా కార్పొరేషను ఇలా పెద్ద మొత్తాలను పెట్టుబడి పెట్టుతుంటే ప్రభుత్వంగుడ్డిగా చూస్తూఉండవచ్చునా? ఇలా జరగడానికి వీలు లేనపడం నిశ్చయం.

ప్రభుత్వం ఇలా బుద్ధి పూర్వకంగా ఒక సంస్థను జాతీయం చేయగూడదనడం మరొకవిషయం. ఆ సంస్థను జాతీయం చేయడానికి ఈ పద్ధతిని మేము అవలంబించ దలచడంలేదు. ఒకానొక సంస్థను జాతీయం చేయ దలిస్తే అలా చెప్పి చేస్తాము. ఐనప్పటికీ కొన్నిశక్తులు పనిచేస్తున్నవి. మొదటి దేశ ఆర్థిక వ్యవస్థకు, స్టాక్ మార్కెటులోనైనా సరే, ఇతర ప్రాంతాలైనా సరే, వాని కలగకుండా చూడడం ప్రభుత్వ కర్తవ్యం. రెండవది కొన్ని ముఖ్యసంస్థలు స్పెక్యులేటర్లు మున్నగువారి చర్యల మూలంగా కూలిపోకుండా చూడడం ప్రభుత్వ కర్తవ్యం. స్టాక్ మార్కెటులో ఉపద్రవకరమైన చివ్వాలు ఉన్నట్లయితే ప్రభుత్వం ద్రవ్యం పెట్టు బడ్లు పెట్టుతుంది. దొడ్డి దోవను వాటిని జాతీయం చేసే ఉద్దేశంతో ప్రభుత్వం పెట్టుబడి పెట్టదు. ఏ సంస్థలలో ప్రభుత్వం వారికి శ్రద్ధ ఉన్నదో ఆ సంస్థలు చెడిపోకుండా చూడడానికి ప్రభుత్వం పెట్టుబడి పెట్టుతుంది. ఎందువల్లననగా అవి ప్రభుత్వ కార్యక్రమానికి తోడ్పడుతున్నవి. పంచవర్ష ప్రణాళిక క్రిందజరుగుతున్న కార్యకలాపాలకు భంగంకలుగకుండా అవిచేస్తున్నవి. ఇట్టి సంస్థలు స్పెక్యులేషన్ అనేసుడిగుణంలో పడకుండా చూడడమే ప్రభుత్వం ఉద్దేశ్యం. ఒకానొక సంస్థను జాతీయం చేయదలచినట్లయితే అలా చెప్పి చేయడానికి భయపడరు.

రజాకార్ సంస్థ

(1వ పేజీ తరువాయి)

మైన చర్యలు గైకొనగలరు.

(మజ్లిస్ ఇత్తెహాదుల్ ముస్లిమీన్ సంస్థ అధ్యక్షుడైన అబ్దుల్ వాహెద్ ఒవైసీ ఇంట్లో గతవారం 8 వేల నుండి రజాకార్లు సమావేశమైన విషయం ప్రభుత్వానికి తెలుసునని శ్రీ సంజీవరెడ్డి ఈ సందర్భంలో అన్నారు.)

ప్రశ్న: మజ్లిస్ పునరుద్ధరణ ఫలితంగా ముస్లిమేతరులలో కలుగుతున్న భయాలను ప్రభుత్వం గమనించినదా?

ముఖ్యమంత్రి: ముస్లిమేతరులలో అటువంటి భయాలు ఏమీలేవు. మజ్లిస్ సంస్థ కార్యక్రమాలు అల్పసంఖ్యాకులైన ముస్లిమ్‌లకే తోడ్పడి తెగలవు.

ప్రశ్న: కాశ్మీర్‌లో షేక్ అబ్దుల్లాకు సహాయం చేయటానికిగాను అక్కడ ఉన్న ట్రిప్రాబాద్‌లో రిపబ్లిక్ సంస్థను జాతీయం చేయదలచినట్లయితే అలా చెప్పి చేయడానికి భయపడరు.

ఖాదా ఒక రజాకార్ ఎంట్ ఏర్పడ్డ విషయం ప్రభుత్వానికి తెలుసునా?

ముఖ్య మంత్రి: కాశ్మీర్‌లో అటువంటి సంస్థ ఇన్నాళ్ళు లేదని ప్రభుత్వానికి తెలియదు. కాని హైదరాబాద్‌లో అటువంటి మజ్లిస్ ఇత్తెహాదుల్ కి, రజాకార్లకి తేడా ఏమీలేదు. రెండూ ఒకటే.

ప్రశ్న: మజ్లిస్ నాయకులు జరిపిన సమావేశాలకు రాష్ట్రమంత్రులలో కొందరు హాజరు కాలేదా?

ముఖ్య మంత్రి: మజ్లిస్ నాయకులతో సంబంధాలు పెట్టుకోవటం ఏ మంత్రికీ వాంఛనీయం కాదు. కాకపోతే మజ్లిస్ నాయకులు వాళ్ళకున్న సాంస్కృతిక సమావేశాలు, సాహిత్య సమావేశాలకు హాజరై ఉండవచ్చు.

ప్రశ్న: హైదరాబాద్ కరాచీ సంఘం అనే కొత్త సంస్థ విషయం ప్రభుత్వానికి ఎప్పుడు తెలుసు?

ముఖ్య మంత్రి: ప్రభుత్వానికి ఆ విషయంతో ఏమాత్రం సంబంధం లేదు.

విజయవంతమైన రవ సంయుక్త వారం!

విజయగోపాల్ వారి

గంగా గౌరీ సంవాదం

నటీనటులు: జానకి, కృష్ణకుమారి, సీత, రమణారెడ్డి, నాగయ్య, సి. హెచ్. నారాయణరావు, రాగిణి, హేములత

రాహత్ హైదరాబాద్ — రీగల్ హైదరాబాద్

ఆటల సమయాలు: 6-30, 9-30

(Cima) — ఫుల్లా రిలీజ్ —

విజయవంతమైన రవ సంయుక్త వారం!

నేడు చూడండి

శ్రీ రాజరాజేశ్వరి పిక్చర్స్ వారి

ఉజ్జ్వల చారిత్రక చిత్రం

అజ్ఞాతముడు

N.T. రామారావు, జగ్గయ్య, రేలంగి, ముక్కామల, మూర్తి, జానకి, రాజసులోచన

సాగర్ హైదరాబాద్ — ప్యారడైజ్ సికింద్రాబాద్ — మార్కండేయ వరంగల్

— చమియా రిలీజ్ —

24 వ సంయుక్త వారం!

"నా జీవితంలో ఇంతవరకు ఇటువంటి ఉత్తమచిత్రాన్ని చూడలేదంటే నమ్మండి అదే చిత్రమంటే.....

ఎ. వి. ఎమ్. వారి

భాభి

ఈ చిత్రాన్ని మళ్ళీ చూడడమే నా ఈరోజు కార్యక్రమం

24 వ సంయుక్త వారం నడుస్తోంది!

ప్రభాత్ హైదరాబాద్ — అలంకార్ సికింద్రాబాద్

ఆటల సమయాలు: 6-00, 9-30

(Trupix) — కర్ణాటక రిలీజ్ —

గురువారం, మార్చి 13వ తేదీన బ్రహ్మాండమైన విడుదల!

ఎన్. సి. ఫిల్మ్స్ వారి

మిస్. బాంబే

నటీనటులు: నళినీజయవంత్, అజిత్, విజయలక్ష్మి, రహమాన్, తివారీ, రమేశ్ దాతార్, భగవాన్

దర్శకత్వం: కేదార్ కపూర్ — సంగీతం: హన్స్‌రాజ్ బేహ్ల్

అశోక్ హైదరాబాద్ — మనోహర్ సికింద్రాబాద్

(Trupix) — విజయ రిలీజ్ —

జయభేరి మ్రోగిస్తున్న 4 వ సంయుక్త వారం!

జగ్గయ్య, అమర్‌నాథ్, ఎ. వి. సుబ్బారావు, శివరావు, సూర్యకళ, రేవతి, లలితారావు, కనకం

నంది పిక్చర్స్ సమర్పించు

శ్రీ కృష్ణ గారడి

(అను భీమార్జున గర్వ భంగం)

కమల్ హైదరాబాద్ — రాజేశ్వర్ సికింద్రాబాద్ — లక్ష్మి వరంగల్ — ప్రభ